VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY
CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 311, పేజీలు - 08

శనివారం, ఫిబ్రవరి 24, 2024 వెల: 5 రూ/.


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# వెంటాడిన మృత్యువు

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి

- లాస్య నందిత మృతి అత్యంత విషాదకరం
- సీఎం రేవంత్, కేసీఆర్ దిగ్భ్రాంతి
- కుటుంబసభ్యులకు సానుభూతి
- లాస్య నందిత తలకు బలమైన గాయాలు
- శరీరంలో ఎముకలు పూర్తిగా దెబ్బతిన్నాయి
- పోస్టుమార్టం ప్రైమరీ రిపోర్టులో కీలక విషయాలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు సీఎస్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో లాస్య నందిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అటు, గాంధీ ఆస్పత్రిలో లాస్య నందిత మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం ఆమె నివాసానికి పార్థివ దేహాన్ని తరలించారు. ఈ నేపథ్యంలో ఆమె నివాసానికి బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు తరలివస్తున్నారు. పలువురు నేతలు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఈస్ట్ మారేడ్ పల్లిలోని శ్మశాన వాటికలో శుక్రవారం సాయంత్రం లాస్య నందిత అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె తండ్రి సాయన్న అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలోనే ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

## కేసీఆర్ పరామర్శ



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కారా?నాలోని నివాసంలో లాస్య నందిత పార్థివ దేహానికి నివాళి అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అటు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఎంపీ కేకే, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు ఇతర నాయకులు లాస్య నందితకు నివాళి అర్పించి ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు.మరోవైపు, ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. కాగా, లాస్య నందిత ప్రమాదానికి సంబంధించి ఓ కీలక విషయాన్ని వెల్లడించారు. ఎమ్మెల్యే కారు రెయిలింగ్ తో పాటు ముందున్న లారీని ఢీకొట్టినట్లు అనుమానిస్తున్నారు. అతి వేగంతో వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టిన ఆనవాళ్లను గుర్తించారు. కారు బానెట్ పై భాగం పూర్తిగా ధ్వంసం కాగా ఎడమ వైపున ఉన్న ముందు చక్రం ధ్వంసమైంది. డ్రైవర్ నిద్రమత్తు, అతి వేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. మీటర్ బోర్డు 100 కి.మీ స్పీడ్ వద్ద స్ట్రైక్ అయినట్లు గుర్తించారు. నందిత కారు బానెట్ పై భాగంలో అంటుకుని ఉన్న ఇసుకను క్లూస్ టీం సేకరించారు. ఔటర్ రింగ్ రోడ్డుపై రెయిలింగ్ ను మాత్రమే ఢీకొంటే ఈ స్థాయిలో ప్రమాదం జరగకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, పూర్తి స్థాయి విచారణ అనంతరమే వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## లాస్య నందిత డ్రైవర్‌పై కేసు

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదం ఘటనపై ఆమె సోదరి నివేదిత పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కారు నడిపిన డ్రైవర్ ఆకాష్ పై 304ఏ కింద కేసు నమోదు చేశామని డీఎస్పీ రవీందర్ రెడ్డి వెల్లడించారు. పూర్తిస్థాయి దర్యాప్తు తర్వాత ఇంకా సెక్షన్ లు ఏమైనా పెట్టాలేమో ఆలోచిస్తామని డీఎస్పీ తెలిపారు. ఉదయం 5.15 గంటలకు ఆకాశ్ తమకు ఫోన్ చేశాడని ఇద్దరికే దెబ్బలు తగిలాయని లొకేషన్ కూడా షేర్ చేశాడని లాస్య సోదరి నివేదిత పోలీసులకు ఫిర్యాదులో తెలిపారు. తాము వెళ్లి చూడగా కారు నుజ్జునుజ్జు అయి ఉందని వివరించారు. మరోవైపు, అతివేగంగా కారు నడపడం వల్లే ప్రమాదం జరిగిందని సంగారెడ్డి ఏఎస్పీ సంజీవ్ రావు వెల్లడించారు. ముందున్న వాహనాన్ని ఢీకొట్టిన తర్వాత అదుపు తప్పి ఓఆర్ఆర్ పక్కన రెయిలింగ్‌ను కారు ఢీకొట్టింది. ప్రమాదం జరిగినప్పుడు లాస్య నందిత బతికే ఉన్నారని ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారని పోలీసులు చెప్పారు. ప్రమాదంలో లాస్య పీఏ, డ్రైవర్ అయిన ఆకాష్ కాళ్లు విరిగిపోయాయని ఏఎస్పీ తెలిపారు.

## రేవంత్ రెడ్డి నివాళి



ఎమ్మెల్యే లాస్య నందిత భౌతికకాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. కారా?నాలో లాస్య నందిత నివాసానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీఎం వెంట మంత్రులు కూడా ఉన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తదితరులు కూడా రేవంత్ రెడ్డి వెంట ఉన్నారు. అనంతరం ఇంటి నుంచి మారేడ్ పల్లి స్మశాన వాటికకు లాస్యనందిత భౌతిక కాయాన్ని తీసుకెళ్లారు. వెంట మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కౌశిక్ రెడ్డి పల్లా, మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు, అశేష జన వాహిని నడుమ అంత్యక్రియలు ముగిశాయి.

## పాడె మోసిన హరీశ్ రావు



ఈ అంత్యక్రియల్లో లాస్య నందిత భౌతికదేహాన్ని పాడెపై తీసుకెళ్తుండగా మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి ఆమె పాడె మోశారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డిలు కూడా పాడె మోసిన వారిలో ఉన్నారు.

## పోస్టుమార్టం రిపోర్టులో విస్తుపోయే విషయాలు

పోస్టుమార్టం రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చింది. కారు ప్రమాద సమయంలో లాస్య నందిత వెనుక సీట్లో కూర్చొని ఉంది. అయితే ఆమె ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు ధరంచలేదు. అందుకే బలమైన గాయాలై స్పాట్‌లోనే కన్నుమూసినట్లు పోస్టుమార్టం ప్రైమరీ రిపోర్టులో డాక్టర్లు వెల్లడించారు. తై బోన్, రిబ్స్ ఫ్యాక్చర్ అయ్యాయని ఒక కాలు పూర్తిగా విరిగిపోయినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. శరీరంలో ఎముకలు పూర్తిగా దెబ్బతిన్నాయని సీటు బెల్టు పెట్టుకోకపోవటంతోనే తీవ్ర గాయాలపాలై ఆమె మృతి చెందినట్లు చెప్పారు. సీటు బెల్టు ధరించి ఉంటే గాయాలు అయ్యేవని ప్రాణాలు మాత్రం దక్కేవని డాక్టర్లు చెబుతున్నారు.

# తెలివిలేని వారే అలాంటి వ్యాఖ్యలు చేస్తారు

**- రాహుల్ గాంధీపై మోదీ ఫైర్**




**లక్నో (ప్రశ్న న్యూస్)** వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. "వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ

6లో ▶

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితురాలిగా కవిత

**- ఛార్జ్‌షీట్ ఫైల్ చేసిన సీబీఐ**

- మలుపు తిరిగిన లిక్కర్ కేసు
- ఇప్పటి వరకు కేసులో సాక్షిగా ఉన్న కవిత
- ఇప్పుడు కవితను నిందితురాలిగా మార్చిన సీబీఐ
- 26న విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ



**హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇన్ని రోజులు ఈ స్కాంలో పాత్ర ఉందని పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా సీబీఐ, ఈడీ సంస్థల అధికారులు విచారించారు. అయితే ఈ కేసులో సమాచారం కోసమే విచారణ చేస్తున్నామంటూ సీబీఐ ఓసారి ఈడీ పలు మార్లు విచారణ చేసింది. అయితే.. మధ్యలో కూడా విచారణకు రావాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించగా ఆమె వెళ్లలేదు. ఈ క్రమంలోనే ఈడీ నోటీసులపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు కూడా. దానిపై ఇంకా కేసు నడుస్తోంది. అయితే ఈ నేపథ్యంలోనే మరోసారి సీబీఐ ఎంట్రీ ఇచ్చింది. కాగా ఈసారి కవితను నిందితురాలిగా పరిగణిస్తూ నోటీసులు కూడా

6లో ▶

# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

**- సిద్దిపేట, జనగాం కలెక్టర్ల మార్పు**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది రేవంత్ సర్కార్. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా

6లో ▶

## తొలి జాబితా సిద్ధం

- టీడీపీ-జనసేన పొత్తులో కీలక పరిణామం
- నేడే మొదటి విడత అభ్యర్థుల జాబితా



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ, పొత్తుల సంగతి తేల్చేందుకు సిద్ధమయ్యాయి.

6లో ▶

# మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న రేవంత్

**- మరో 2 పథకాలపై కీలక ప్రకటన**

తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న సీఎం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ ఇక్కడ్నుంచే ప్రారంభించినట్లు గుర్తు చేశారు.



**ములుగు (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరో రెండు గ్యారెంటీల అమలుకు తేదీ ఖరారు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ నెల 27 నుంచి ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రియాంక గాంధీ చేతులు మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

6లో ▶


# వంద మంది విలన్ల కంటే చంద్రబాబు దుర్మార్గుడు

**- ఒంగోలు సభలో జగన్ విమర్శలు**

- ప్రకాశం జిల్లా ఒంగోలులో భారీ సభ
- ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన సీఎం జగన్
- చంద్రబాబు అసూయతో రగిలిపోతున్నాడని విమర్శలు
- కుట్రలన్నీ అధిగమించి ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని వెల్లడి

**ఒంగోలు (ప్రశ్న న్యూస్)** వంద మంది సినిమా విలన్ల దుర్మార్గం కంటే చంద్రబాబు దుర్మార్గమే ఎక్కువ అని సీఎం జగన్ ఆరోపించారు. ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు ఒక్క పేదవాడికీ చంద్రబాబు సెంటు స్థలం ఇవ్వలేదని.

6లో ▶





# వనం దేవతలను దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు

## అమ్మ వాళ్లకు నిలువెత్తు బంగారం సమర్పించిన శ్రీధర్ బాబు







మంథని( ప్రశ్న న్యూస్) ఆసియా ఖండంలోని అతిపెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర లో శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవార్లకు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర వనితలైన శ్రీ సమ్మక్క సారలమ్మలు అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల దేవతలుగా ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మలను కోట్లాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. దేవత స్వరూపంగా భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం గా భక్తుల మదిలో నిలిచిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున సమ్మక్క సారలమ్మలకు పట్టు వస్త్రాలు, బంగారం శ్రీధర్ బాబు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతర ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# శ్రీధర్ బాబు కృషితో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతాయి

## - మంథని ఎంపీపీ కొండ శంకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం చిల్లపల్లి గ్రామం లో శుక్రవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షలు మంజూరీ చేయించిగా సి సి రోడ్డు ఆరికేండ్ల శేకర్ గౌడ్ ఇంటినుండి బండారి రాములు 5 లక్షలు సి సి నిర్మాణ పనులు ఎంపీపీ కొండా శంకర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా అని వారు తెలిపారు. శ్రీధర్ బాబు కృషి వల్ల గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కోన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం అని వారు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గుమ్మడి సత్యవతి రాజయ్య, పూదరి లక్ష్మీ లచ్చయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరె సతీష్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉడుత పోచం వేల్పుల రాజయ్య ఆరె బీరయ్య గుమ్మడి రాజయ్య ఆరె పర్వతాలు బండారు రాములు ఆరె కుమార్ ఆరె సాయికుమార్ పేల్పుల నరేష్ కొంగండి సతీష్ కొంగండి మోహన్ కాలి కిషోర్ శేఖర్ గౌడ్ ఉమ్మల రాజయ్యలు తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి

## గుంజపడుగులో పౌర పఠన మందిరం ప్రారంభించిన అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



మంథని (ప్రశ్న న్యూస్ ) విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ మంథని మండలం గుంజపడుగులో గ్రామ పంచాయతీలో పౌర పఠన మందిరం (లైబ్రరీ) ను ఎంపీపీ కొండా శంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ జీవన విధానాన్ని విద్య మారుస్తుందని, కుటుంబం లో ఒక సభ్యుడు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకుంటే, సమాజంలో చాలా మందికి స్ఫూర్తి అవుతాడని, తమ కుటుంబం సైతం విద్యపై శ్రద్ధ పెట్టిన కారణంగా మంచి స్థితిలో ఉందని అమే తెలిపారు. ఎంపీపీ కొండ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ చదువుకునేందుకు వీలుగా సమానమైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని వారు సూచించారు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ ఎంపీటీసీ ఉదరి లక్ష్మీ లచ్చన్న గ్రామపంచాయతీ సిబ్బంది సంబంధిత అధికారులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి.

## - పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు. చంద్రుపట్ల సునీల్ రెడ్డి



మంథని( ప్రశ్న న్యూస్ ) బీజేపీ మంథని పార్టీ ఆఫీస్ లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ రావుల రాంనాథ్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ అనంతరం వారు మాట్లాడుతూ.రేపు పెద్దపల్లి జిల్లా రామగుండం, మంథని నియోజకవర్గలలో ప్రారంభం మవుతున్న విజయసంకల్ప యాత్రను పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణ రెడ్డి ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొంటారు, మన దేశం మరింత అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే, మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని, ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధాని గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు, గల్లీ లో ఏ ప్రభుత్వం ఉన్న ఢిల్లీ లో మాత్రం బీజేపీ ప్రభుత్వం ఉండాలని ప్రతి ఒకరు కోరుకుంటున్నారు, సాధ్యం కాని హామీలు, జుట మాటలతో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కాకముందే తీవ్ర వెతిరేకత ఉందని, బి ఆర్ స్ పార్టీ కి తెలంగాణ ఇకా ఏ మాత్రం ఆదరణ లేదని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానలతో సంచలన విజయం సాధిస్తుందని, అన్నారు.అసెంబ్లీ కన్వినర్ మల్కామోహన్ రావు, మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండాపాక సత్యప్రకాష్, సెన్సార్ బోర్డు మెంబెర్ బోగోజు శ్రీనివాస్, మంథని మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, , బి ఎస్ ఏ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండల ఇంచార్జ్ మట్ట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం

## - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఎంతో భవిష్యత్తు కలిగిన కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందటం ఎంతో బాధాకరం. ఆమె మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందిత తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సాయన్న తో నాకు సన్నిహిత సంబంధం ఉండేదని,ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్థులవడం ,ఇదే నెలలో నందిత కూడా ఆకస్మికంగా మరణం చెందడం అత్యంత విషాదకరం అని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం అత్యంత బాధాకరం, ఎంతో గొప్ప రాజకీయ భవిష్యత్ ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాదం అని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని, ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశం

## - ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

## - సమావేశంలో పాల్గొన్న కూకట్పల్లి ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ,సప్త గిరి కాలనీ, భాష్యం స్కూల్ వద్ద ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్,ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ,నవోదయ కాలనీ లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారాని కై తీసుకోవాల్సిన చర్యల పై ఎమ్మెల్యే గాంధీ కార్యలయం లో కూకట్పల్లి ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, కాలనీ వాసులతో చర్చించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రచించాలని, వాహనాల రద్దీ వలన ఉదయం పూట ,సాయంత్రం పూట రహదారులు నిత్యం రద్దీగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు అని, ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉంది అని, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు,ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారు అని , గంటల కొద్దీ రోడ్డు పైన ఉండలసి వస్తుంది అని, ట్రాఫిక్ సమస్య కు వెంటనే పరిష్కారం చూపాలని ,ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టాలని, ప్రజలకు సాంత్వన చేకూరేల అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ ,నవోదయ కాలనీ లలో నెలోకన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అవసరం ఉన్న చోట విభాగిణి లు ఏర్పాటు చేయాలని,రోడ్డు మళ్లింపు చర్యలను తీసుకోవాలని,రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని , ప్రజలకు సుఖవంతమైన, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలిచేయలని, కాలనీ వాసులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, పలు కాలనీ వాసులు శర్మ, మల్లయ్య ,హర్ష ,రాజీ రెడ్డి, ప్రవీణ్, శివ శంకర్,మదన్, సత్యనారాయణ, అల్లురయ్య, స్వరూపనంద్, శ్యామ్ కుమార్, హేమ చందర్, వినోభా,ప్రభాకర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తోనే సమగ్ర అభివృద్ధి

- బీజేపీ శాసన సభ పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి
- సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ
- చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- దేశ అభివృద్ధి మోదీ ప్రభుత్వంతోనే సాధ్యం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) విజయ సంకల్ప యాత్ర లో భాగంగా ఈరోజు శేరిలింగంపల్లి అసెంబ్లీ నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో, హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభా పక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి,చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, కొరదాల నరేష్ , కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,సురభి రవీంద్ర రావు ,ప్రభాకర్ యాదవ్, మహేష్ యాదవ్ , నవతారెడ్డి,సింధు రెడ్డి,బిందు, నరేందర్ రెడ్డి ,మహేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్,బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణ లో 5 యాత్రలు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు, యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు. దేశ అభివృద్ధి అణగారిన వర్గాల అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు, మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు, గత ప్రభుత్వం చేసిన మోసాలు ప్రజలకు అవగాహనా ఉందని, ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమని, ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు ,డివిజన్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో రాష్ట్రస్థాయి అండర్ -14 క్రికెట్ పోటీలు 26 నుంచి 29 వ తేదీ వరకు...



మంథని( ప్రశ్న న్యూస్ )రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ఎస్.జి.ఎఫ్.టి.ఎస్ అండర్-14 బాలుర క్రికెట్ పోటీలు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్ జి ఎఫ్ టి ఎస్ సెక్రటరీ డాక్టర్ కే. రాంరెడ్డి, పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ కొమరోజ్. కృష్ణ తెలిపారు. 67 వ ఎస్ జి ఎఫ్ టి ఎస్ క్రికెట్ పోటీలు ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తారు. గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన కరీంనగర్ ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ టి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల స్టేడియంలో జరిగాయి. ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా( కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల) నుండి రాష్ట్రస్థాయి పోటీలకు క్రికెట్ టీంను ఎంపిక చేశారు. పెద్దపల్లి జిల్లా నుండి పల్లె సాక్షిత్ రావు,ఎస్.కే సాదిక్, ఎం.డి తాజొద్దిన్, అర్.చిరు వెంకట ప్రసాద్, కే. కౌశిక్, అర్. ఆశ్రిత్, సి.హెచ్ రక్షిత్ లు, కరీంనగర్ జిల్లా నుండి ఎం.డి ఆఫ్రిద్, ఏ.సిద్దార్థ, ఏ.అరవింద్ లు, సిరిసిల్ల నుండి జీ.శివనాగ్, డి.చరణ్ తేజ్, జే.నవదీప్, పి.ఈశ్వర ప్రసాద్ లు, జగిత్యాల జిల్లా నుండి పి.రాహుల్, ఉన్నత్ శౌర్య లు, స్టాండ్ బై ప్లేయర్స్ గా అత్యున్నానంద శశ్రీ, పి.హర్షిత్, లవన్, కే. అజయ్ చంద్ర లు సెలెక్ట్ అయ్యారు.

# ఎంపీ ఎన్నికల్లో జీవన్‌కు మద్దతు పలుకుతామని హామీ

## - ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఆర్యవైశ్య సంఘం నేతలు హామీ

**జగిత్యాల :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతు పలుకనున్నట్లు జగిత్యాల ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు.శుక్రవారం జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ స్వగృహంలో రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో శాసనమండలి సభ్యులు జీవన్ రెడ్డి పాల్గొని మద్దతు కోరారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఎరవెల్లి సురేష్ , ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమాటల శ్రీనివాస్,రిటైర్డ్ ఎండోమెంట్ అధికారి ఊటూరి ప్రభాకర్ తో పాటు పలువురు ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంపాదకీయం

# భవిష్యత్ అంతా ఏఐదే

కృత్రిమ మేథ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్. దీని ప్రభావం ప్రపంచంపై బాగానే పడుతోంది. ఇప్పుడిప్పుడే.. ప్రవేశిస్తున్న ఈ అత్యంత అధునాతన సాంకేతిక వ్యవస్థ ఇప్పటికే చాలా రంగాల్లోకి ప్రవేశించింది. రాబోయే కాలమంతా దీనిదే అంటున్నాయి సర్వేసంస్థలు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్ వంటి వాటిలో రానున్న మూడేళ్ల కాలంలో అంటే 2027 నాటికి భారీగా వృద్ధి చెందుతుందని నాస్కామ్ అంచనా వేసింది. సాధారణంగా కృత్రిమ మేథ అంటే.. ఇటీవల కాలంలోకొంత ఆందోళనలు చోటు చేసుకున్నాయి. దీనివల్ల ఊడిపోతున్న ఉద్యోగాలు సహా.. మనిషి కన్నా.. 100 రెట్లు ఎక్కువగా ఆలోచన చేస్తుందని.. ఫలితంగా ఇది చెడుకు దారితీస్తుందని మేధావులు సైతం చెప్పుకొచ్చారు. అయితే.. ఏ వ్యవస్థలో అయినా.. మంచి, చెడు రెండు ఉంటాయి. ఇప్పుడు కృత్రిమ మేథలోనూ ఈ రెండు ఉన్నాయనే చెబుతున్నారు. కృత్రిమ మేధ ఆధారిత సేవల మార్కెట్ భారత్‌ఏటా 25-35% వృద్ధిని సాధిస్తుందని నాస్కామ్ తన నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా 2027 నాటికి ఏఐ మార్కెట్ దేశీయంగా 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.41 లక్షల కోట్ల) స్థాయికి చేరుతుందని వివరించింది. టెక్నాలజీ బడ్జెట్ కేటాయింపులు పెరగడం, మానవ వనరుల లభ్యత, ఏఐ సేవలకు ప్రాధాన్యం పెరుగుతుందని విశ్లేషించింది. 'ఏఐ పవర్డ్ టెక్ సర్వీసెస్' పేరుతో ఈ నివేదికను కన్సల్టింగ్ సేవల సంస్థ అయిన బీసీజీతో కలిసి నాస్కామ్ ఆవిష్కరించింది. ప్రపంచ వ్యాప్తంగా ఏఐ రంగంలోకి పెట్టుబడులు ఏటా 24% పెరుగుతున్నాయి. 2023లో 83 బిలియన్ డాలర్ల (సుమారు రూ.6.89 లక్షల కోట్ల) పెట్టుబడులను ఈ రంగం ఆకర్షించింది. ప్రధానంగా డేటా అనలిటిక్స్, జెన్‌ఏఐ, మెషీన్ లెర్నింగ్, ఆల్గోరిథమ్ అండ్ ప్లాట్‌ఫామ్స్ విభాగాల్లోకి అధికంగా పెట్టుబడులు వస్తున్నాయిమనదేశంలో ఐటీ కంపెనీలు డిజిటల్ కంటెంట్, డేటా అనలిటిక్స్ సప్లై చైన్ రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయిస్తున్నాయి. కొన్ని కంపెనీలు కేవలం ఏఐని వినియోగించడమే కాదు.. తమ సేవల తీరును సరికొత్తగా మారుస్తున్నాయి. మన దేశంలో 4.2 లక్షల మంది ఏఐ నిపుణులు ఉన్నారు. ఏటా ఈ నిపుణుల సంఖ్య పెరుగుతోంది. ఈ విషయంలో ప్రపంచంలోని అగ్రశ్రేణి-5 దేశాల జాబితాలో మనదేశం ఒకటి. ఏఐపై పెట్టుబడులు పెరుగుతున్నందున, ఏఐ నిపుణుల అవసరాలు పెరుగుతాయని నాస్కామ్ వెల్లడించింది. నిపుణుల సంఖ్య ఏటా 15% పెరగాల్సిన అవసరం ఉన్నట్లు పేర్కొంది. దీన్ని పరిగణనలోకి తీసుకునే, ఐటీ కంపెనీలు తమ సిబ్బందిలో ఏఐ నైపుణ్యాలు పెంపొందించడానికి చర్యలు తీసుకుంటున్నాయి. కొన్ని సంస్థలు వచ్చే మూడేళ్లలో బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,300 కోట్ల)కు పైగా నిధులు ఖర్చు చేయడానికి సిద్ధపడుతున్నాయి.ఏఐ పరిజ్ఞానంతో ఐటీ కంపెనీలు తమ వినియోగదార్లకు కొత్త సేవలు ఆవిష్కరించడంతో పాటు అదనపు విలువను జోడించగలుగుతున్నాయని నాస్కామ్ ప్రెసిడెంట్ దేబ్‌జానీ ఘోష్ వివరించారు. ఏఐ వినియోగంలో భద్రత, నైతిక విలువలకూ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. లేకపోతే.. మంచి కన్నా.. చెడుకు అవకాశం ఎక్కువగా ఉంటుందనే హెచ్చరికలు కూడా వస్తున్నాయి. మరో వైపుప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న టెక్నాలజీ కొత్త అవకాశాలను అందిస్తుంది. అయితే ఇటీవల కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రం ప్రజలను భయపెడుతుంది. ఏఐ వల్ల ఉద్యోగాలు తీవ్రంగా ప్రభావితం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే కొంత మంది మాత్రం ఏఐను సరిగ్గా నిర్వహిస్తే చాలా ప్రయోజనాలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఏఐపై పెద్దస్థాయిలో పరిశోధనలు సాగుతున్నాయి. కానీ ఇటీవల ఓ వార్త మాత్రం ఏఐ వల్ల కలిగే నష్టాలను వివరిస్తుంది. ముఖ్యంగా ఏఐను నియత్రించే అవకాశం మానవులకు ఉండదని, అదే జరిగితే మానవ మనుగడకే ఏఐ వల్ల ముప్పు సంభవిస్తుందని పేర్కొంటున్నారు. ప్రఖ్యాత ఏఐ భద్రతా నిపుణుడు డాక్టర్ రోమన్ వీ యాంపోలిస్కీ తన రాబోయే పుస్తకం ఏఐ అన్‌ఎక్స్‌పాండబుల్, అన్ ప్రిడిక్టబుల్, అన్ కంట్రోలబుల్ అనే పుస్తకంలో ఏఐ వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ పుస్తకం కృత్రిమ మేధస్సు ద్వారా ఎదురయ్యే సంభావ్య ప్రమాదాల గురించి తెలియజేస్తుంది. ప్రస్తుత సాంకేతికత దాని సురక్షితమైన, నైతిక ఉపయోగాన్ని నిర్ధారించడానికి రక్షణగా లేదని డాక్టర్ యాంపోలిస్కీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాంపోలిస్కీ రచించిన పుస్తకంలో ఏఐ వల్ల కలిగే నష్టాలను ఓ సారి తెలుసుకుందాం.డాక్టర్ యాంపోలిస్కీ ఏఐకు సంబంధించిన విస్తృతమైన పరిశోధన ఈ పుస్తకంలో ప్రచురించారు. మానవ సామర్థ్యాలను అధిగమించిన తర్వాత సూపర్-ఇంటెలిజెంట్ ఏఐను మనం నియంత్రించగలమనే కచ్చితమైన రుజువు లేదని పేర్కొంటున్నారు. ఈ "అస్తిత్వ ముప్పు" అతను దానిని పిలుస్తున్నట్లుగా పెద్దదిగా ఉంది.

తనిఖీ చేయకుండా వదిలేస్తే వినాశకరమైన పరిణామాలకు అవకాశం ఉంది. ఈ పుస్తకంలో ఏఐకు సంబంధించిన స్వయంప్రతిపత్తి, అనూహ్యత ద్వారా ఎదురయ్యే స్వాభావిక సవాళ్లను వివరించారు. ఈ ఫీచర్లు అపారమైన సామర్థ్యాన్ని అందిస్తున్నప్పుడు ఏఐ మానవ నియంత్రణలో ఉందని నిర్ధారించడం కష్టతరం చేస్తుందని పేర్కొంటున్నారు. డాక్టర్ యాంపోలిస్కీ సందేశం స్పష్టంగా, అత్యవసరంగా ఉందని పలువురు టెక్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బలమైన ఏఐ భద్రతా చర్యలను అభివృద్ధి చేయాలని కూడా సూచిస్తున్నారు. ఏఐ వ్యవస్థలను తనిఖీ చేయని స్వయంప్రతిపత్తితో పనిచేయడానికి అనుమతించే ముందు మానవ నియంత్రణ, అవగాహనకు ప్రాధాన్యతనిచ్చే సమతుల్య విధానం అమలు చేయాలని యాంపోలిస్కీ చెబుతున్నారు. ముఖ్యంగా ఏఐను మానవాళి ఎదుర్కోబేయే అతి ముఖ్యమైన సమస్యగా చాలామంది భావించవచ్చని ఆయన పేర్కొంటున్నారు. అయితే ఏఐ పెరుగుదల అనేది ప్రపంచంలో కొత్త సమస్యలను కారణం అవుతుందని చెబుతున్నారు.

# అత్యంత పవిత్ర స్థలాలలో ప్రధానమైనది ప్రయాగరాజ్



ప్రయాగ్ రాజ్‌లోని ప్రయాగ హిందువులకు అత్యంత ముఖ్యమైన పవిత్ర యాత్ర స్థలం. సాంప్రదాయకంగా నదీ సంగమాలను పవిత్రమైన ప్రదేశాలుగా పరిగణిస్తారు, కానీ సంగంలో సంగమం యొక్క ప్రాముఖ్యత అత్యంత పవిత్రమైనది. ఎందుకంటే ఇక్కడ పవిత్ర గంగా, యమునా, పురాణ సరస్వతి ఒక్కటి అవుతాయి.

### కుంభమేళా పవిత్ర భూమి

త్రివేణి సంగమం,మధ్య భారతదేశంలోని పవిత్ర ప్రదేశాలలో ఒకటి, త్రివేణి సంగమం అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్)లోని సివిల్ లైన్స్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది మూడు నదులు కలిసే ప్రదేశం - గంగా, యమునా మరియు సరస్వతి (ఇది ఒక పౌరాణిక నది, ఇది 4,000 సంవత్సరాల క్రితం ఎండిపోయిందని భావిస్తున్నారు). ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా జరిగే ప్రదేశాలలో ఇది ఒకటి. మేళా యొక్క ఖచ్చితమైన తేదీ హిందూ క్యాలెండర్ ప్రకారం పంచాంగం ప్రకారం నిర్ణయించబడుతుంది .

గంగా, యమునా, సరస్వతి అనే మూడు నదులు భారతీయ పురాణాలలో అత్యంత గౌరవనీయమైన ప్రాధాన్యతను సంతరించుకున్నాయి, అందువల్ల ఈ నదుల సంగమ ప్రదేశానికి విపరీతమైన మతపరమైన ప్రాముఖ్యత ఉంది. హిందూ పురాణాల ప్రకారం, పవిత్ర త్రివేణి సంగమంలో స్నానం చేయడం వల్ల అన్ని పాపాలు తొలగిపోయి పునర్జన్మ చక్రం నుండి విముక్తి చేస్తుంది. అంతేకాకుండా, సంగం కూడా సందర్శించడానికి అందమైన ప్రశాంతమైన ప్రదేశం. కొద్దిగా ఆకుపచ్చని యమునా నదిని కలిసే గోధుమరంగు గంగ నిజంగా చూడదగ్గ దృశ్యం.మెల్లగా ప్రవహించే గంగా యమునా జలాల వద్ద పడవ ప్రయాణం చేస్తే, రెండు నదుల నుండి నీటి రంగులలో తేడాను గుర్తించగలుగుతారు. సంగం వద్ద తయారు చేయబడిన తాత్కాలిక చెక్క బ్యాంకులు కూడా ఉన్నాయి. కావున, కావలసిన భక్తులు సంగమ ప్రదేశంలోనే స్నానాలు చేయవచ్చు. త్రివేణి సంగమం వద్ద స్నానం చేయడానికి, ముఖ్యంగా చలికాలంలో నీరు తగినంత శుభ్రంగా ఉండి చాలా లోతు తక్కువుండడం వల్ల నదిలో స్నానం చేయడం వింత అనుభూతిని ఇస్తుంది.





### ప్రయాగ మాధవేశ్వరి ఆలయం

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రయాగ్‌రాజ్‌లోని అలోపిబాగ్‌లో ఉన్న శక్తిపీఠం. ఈ ఆలయంలో ఏ దేవతా విగ్రహం ఉండదు. విగ్రహానికి బదులుగా చెక్క బండి లేదా 'డోలి' ఉంటుంది. దానినే భక్తులు దేవతగా భావించి భక్తితో పూజిస్తారు. అలోపి (అదృశ్యమైన) అనే మూలం శివుని భార్య సతిదేవి మరణం తరువాత, దుఃఖంలో ఉన్న శివుడు ఆమె మృతదేహంతో ఆకాశంలో గమ్యం లేకుండా తిరిగాడని పురాణలు తెలుపుచున్నాయి. ది గమనించిన విష్ణువు అతనిని ఈ వేదన నుండి విముక్తి చేయడానికి సతీదేవి శవంపై తన చక్రాన్ని విసురుతాడు. దాని ఫలితంగా సతీదేవి శరీర భాగాలు విచ్ఛిన్నమై, పూర్వపు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో అవశేష శరీరం భాగాలు వివిధ ప్రదేశాలలో పడగా ఆ ప్రదేశాలు సతీదేవి శరీర భాగాల స్పర్శతో పవిత్రమయ్యాయి. తద్వారా ఆప్రదేశాలు లేదా ప్రాంతాలు పవిత్రంగా భావించబడుతు వాటినే శక్తిపీఠాలు అని వ్యవహరిస్తుంటారు. చివరి భాగం ఈ ప్రదేశంలో పడిందని పురాణ కథనం. తద్వారా "అలోపి" అని పేరు పెట్టారు. అలోపి అంటే అదృశ్యమైందని అర్థం. ప్రయాగ్‌రాజ్‌లో ఒకే ఒక్క శక్తి పీఠం ఉంది. అది సతీదేవి వేళ్లు పడిపోయినట్లు భావించే లలితా దేవి ఆలయం అని మరొక కథనం.

### ప్రయాగ్రాజ్ వద్ద మహా కుంభమేళా

ఈ పవిత్ర త్రివేణి సంగమం ను ప్రయాగ, తీర్థాగ్ని, ప్రయాగ్రాజ్ అని కూడా పిలుస్తారు ప్రయాగలలో ఇది మొదటి పవిత్ర క్షేత్రం.

దాదాపు అన్ని వర్ణాల భరతవాసులు తమ జీవితకాలంలో ఒకసారైన ఈ ప్రాంతాన్ని సందర్శించాలని కోరుకుంటారు. ఈ క్షేత్రంలో జరిగే మహా కుంభమేళ ప్రపంచం నలుమూలల నుండి లక్షలాది మందిని ఆకర్షిస్తుంది. గంగా, యమున, సరస్వతి నదుల పవిత్ర సంగమంలో పవిత్ర స్నానం చేయడానికి లక్షలాది మంది ఒకే వేదికపై ఎలా పాల్గొంటారనేది ఇప్పటికీ ఆశ్చర్యంగా ఉంది. ప్రతిసారి పవిత్ర కుంభమేళాకు హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతూనే వస్తుంది ఇక్కడ పుణ్యస్నానానికి వచ్చి బయలు దేరి వెళ్లేవారు ఉండగా, ఇక్కడే శాశ్వతంగా ఉండేందుకు ఇష్టపడే గొప్ప శ్రీరామభక్తి ఉంది. శ్రీ హనుమంతుడే ఈ పవిత్ర క్షేత్రంలో శ్రీరామ భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదిస్తు ఇక్కడ కొలువై ఉన్నాడు. హనుమంతుడు ఇక్కడ నివసించడానికి ఎలా వచ్చాడు అనే పురాణ కథనాన్ని తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది

### శ్రీ బడే హనుమాన్ ఆలయ పురాణం

గంగానది ఒడ్డున ప్రయాగకు ఉత్తరాన 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నౌజ్ నగరంలో గొప్ప హనుమంతుని భక్తుడైన ఒక ధనవంతుడు నివసించేవాడని, అతనికి సంతానం కలగకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురై సంతానం కోసం హనుమంతున్ని ప్రార్థించి హనుమంతునికి ఆలయాన్ని నిర్మిస్తే సంతానం కలుగుతుందని భావించాడు.

అతని ఆశయాన్ని సాకారం చేసుకోవడానికి తయారు చేసిన హనుమంతుని విగ్రహాన్ని పొంది ఆలయంలో ప్రతిష్ఠించడానికి చాలా పెద్దదైన హనుమంతుని విగ్రహన్ని ఆచారం ప్రకారం, గంగా నదికి తీసుకెళ్లి పవిత్రం చేశారు. విగ్రహాన్ని ప్రయాగ క్షేత్రానికి తీసుకెళ్లి సంగమంలో అభిషేకం చేయించాలని పలువురు అభిప్రాయపడ్డారు. దాని ప్రకారం ఆ భారీ విగ్రహాన్ని ప్రయాగకు తీసుకెళ్లి, దారిలో వచ్చే అన్ని క్షేత్రాల్లో పూజాధికాలను నిర్వహించారు. హనుమంతుని కోరిక మేరకుప్రయాగ్‌రాజ్ యొక్క ఈ పవిత్ర ప్రదేశానికి భారి విగ్రహం చేరుకున్నప్పుడు, గంగా, యమున అంతర్వాహిని-ప్రవాహంలో కనిపించని సరస్వతి యొక్క పవిత్ర సంగమం (సంగం) వద్ద హనుమాన్ విగ్రహానికి పవిత్ర జలంతో అభిషేకం చేసి ఈ పవిత్ర స్థలంలో నిద్రిస్తుండగా, హనుమంతుడు అతని కలలో కనిపించి, తనకు త్వరలో సంతానం కలుగుతుందని వరం ఇస్తు హనుమాన్ విగ్రహన్ని ప్రయాగరాజ్‌లోనే వదిలివేయాలనగా అ ధనవంతుడు హనుమంతుని దీవెనలతో విపరీతంగా సంతోషించి హనుమంతుని సూచన మేరకు ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న హనుమంతుని భారీ విగ్రహాన్ని వదిలి తన ఇంటికి బయలు దేరాడు. హనుమంతుడు చాలా కాలం పాటు ఈ క్షేత్రంలో కొలువై ఉన్నాడు. కాలక్రమంలో ఈ పవిత్ర నదుల ఒడ్డున ఉన్న అనేక ప్రాంతాలు వరదల కారణంగా ముంపునకు గురయ్యాయి. నదుల గమనంలో కూడా మార్పు వచ్చింది. ఈ కారణాలన్నింటితో బడా హనుమాన్ కొంతకాలం పాటు నీటిలో మునిగి ఉండడంతో నది ఇసుకలో లోతుగా మునిగిపోయాడు.చాలా సంవత్సరాల తర్వాత, హనుమంతుడు పవిత్ర గంగానది ఒడ్డున ఇసుక వాహిక నుండి పైకి వచ్చి భక్తులను ఆశీర్వదించాలని నిర్ణయించుకున్నాడు. శ్రీ బాలగిరి అనే సాధువు సంగంలోని పవిత్ర నదుల సంగమంలో క్రమం తప్పకుండా స్నానం చేసేవాడు. ఈ సాధువు తన త్రిశూలాన్ని ఒడ్డున నిలబెట్టి, సంగమంలో స్నానం చేసేవాడు. కానీ మాఘమాసంలో ఒక నిర్దిష్ట రోజున అతను తన త్రిశూలాన్ని నది ఒడ్డున ఇసుకలో నిలపలేక పోయాడు. దీంతో ఇసుక కింద ఏదో ఒక వస్తువు ఉండడంతో త్రిశూలం నిలవలేక పోతుందని అందువలన, అతను అక్కడ జాగ్రత్తగా త్రవ్వడంతో ఆశ్చర్యానికి గురై హనుమంతుని యొక్క భారీ విగ్రహాన్ని కనుగొన్నాడు. మహాత్మా శ్రీ బాలగిరి పులకించిపోయి, శయన స్థితిలో ఉన్న హనుమంతుని విగ్రహానికి పూజాధికాలను ఆచరించి నైవేధ్యాన్ని సమర్పించారు. ఈ విగ్రహాన్ని నిలుచున్న స్థితిలో ఉంచడానికి లేదా దానిని వేరే సురక్షిత ప్రదేశానికి తరలించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అక్కడే కొలువైన హనుమంతుడు తన భక్తులను ఆశీర్వదిస్తు అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నాడు. శ్రీ బాలగిరికి హనుమాన్ ఎక్కడ దర్శనం ఇచ్చాడో అదే స్థలంలో ఈ రోజు కూడా మనం స్వామిని శయన స్థితిలో చూస్తున్నాముశ్రీ బడా హనుమంతుడు తనను తాను స్థాపించిన మందిరానికి శ్రీ బాలగిరిజీ ధ్వజస్తంభాన్ని నిర్మించారు. నేటికీ ప్రజలు తమ కోరికతో ఆలయాన్ని సందర్శించి కోరిన కోరిక నెరవేరిన తర్వాత ఆలయాన్ని మళ్లీ సందర్శిస్తామని మొక్కుకుంటారు.

**విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్**

## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ గా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా కోరారు. కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో పరీక్షలు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని, పరీక్ష వేళల్లో మరియు రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు లేకుండా ఆయా అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ గాని, ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రిని గాని తనతో సహా ఏ ఒక్క అధికారికి అనుమతి లేదని తెలియజేశారు. గంట ముందే చేరుకోవాలి.పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్నట్లు పాలనాధికారి రాజర్షి షా తెలిపారు. పరీక్షలు ఉదయం గం. 09:30 ని. నుండి మధ్యాహ్నం గం.12: 30 ని. వరకు నిర్వహిస్తారని తెలిపారు.ఈ సంవత్సరం జనరల్ సైన్స్ పేపర్ ను రెండు రోజులు పేపర్ 1 మరియు పేపర్ 2 గా నిర్వహిస్తారని తెలిపారు. తేదీ 26.03.2024 నాడు జనరల్ సైన్స్ పేపర్ 1 (ఫిజికల్ సైన్స్) 28.03.2024 నాడు పేపర్ 2 (బయలాజికల్ సైన్స్) ఉంటుందని ఇవి ఉదయం గం. 9:30 నుండి గం. 11:00 వరకు మాత్రమే ఉంటాయని ఈ మార్పును విద్యార్థులు గుర్తించాలని తెలియజేశారు. ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.జిల్లాలో మొత్తం పదివేల మూడు వందల మంది విద్యార్థులకు గాను 68 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలియజేశారు. సప్లమెంటరీ విద్యార్థుల 89 మందికి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మెదక్ లో కేంద్రం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, డిఎస్ఓ రాజిరెడ్డి, ఏఎంవో సుదర్శనమూర్తి, అడిషనల్ ఎస్పీ మహేందర్, ఆర్టీసీ డిఎం సుధా, మెడికల్ ఆఫీసర్ నవీన్, ఎలక్ట్రిసిటీ ఏఈ మోహన్ బాబు, తపాలాధికారి దౌలత్ బాషా, డిటివో సాయిలు, ఆర్ టి ఏ రిచర్డ్ ,సంబంధిత శాఖ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నాపై ఎన్ని కేసులు పెట్టినా ఈ కెమికల్ పరిశ్రమపై నా పోరాటం ఆగదు..

**అశోక్ సాదుల**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )నిన్నటి రోజున శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ అనే కెమికల్ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న టీం క్యూ న్యూస్, 99 టీవీ న్యూస్ మీడియా మిత్రులు నన్ను సంప్రదించగా ఈరోజు మీడియా మిత్రులతో కలిసి కంపెనీ వద్దకు వెళ్లి నేను మాట్లాడే వీడియోలు తీస్తుండగా ఈ ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీ యాజమాన్యం నాపై కేసులు పెట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేసి నన్ను భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. అంతలోనే స్థానిక శివ్వంపేట ఎస్సై కి అశోక్ సాదుల కి ఫోన్ చేసి ఈ కెమికల్ పరిశ్రమ యాజమాన్యం నీపై ఫిర్యాదు చేశారని తెలియజేయడం జరిగింది. ఇలాంటి భయభ్రాంతులకు ఎప్పుడు కూడా అశోక్ సాదుల బెదరను, ఆదరను అని నాపైన ఎన్ని కేసులు పెట్టిన ఎంత భయభ్రాంతులకు గురిచేసిన ఆ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని ఆపెంతవరకు ఆ కంపెనీపై నా పోరాటం ఆగదని తెలియజేశారు.

## జగిత్యాల టౌన్ సిఐ సస్పెండ్



జగిత్యాల (ప్రశ్న న్యూస్) అవినీతి, క్రైం బర్కింగ్ ఆరోపణల నేపథ్యంలో జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్-1ఐ.జి ఉత్తర్వులు జారీ చేశారని జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడించారు.

ఈ మేరకు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన విడుదల చేశారు.

## కడప రిమ్స్ ఆర్ఎంఓ వై.శ్రీనివాసులు సేవలు భేష్

- పేదలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలు
- సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా వైద్యసేవలు
- ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగిస్తున్న ఆర్ఎంఓ



**కడప (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదలకు, రోగులకు వైద్య సేవలు మెరుగ్గా అందుతున్నాయి. గత పాలనతో పోల్చితే ప్రస్తుతం సేవల్లో నాణ్యత బాగా పెరిగింది. ఇందుకు కడప రిమ్స్ ఆస్పత్రి మంచి ఉదాహరణ. అయితే చీఫ్ సర్జన్, ఆర్ఎంఓ వై.శ్రీనివాసులు కడప రిమ్స్ పాలనా పగ్గాలు చేపట్టినప్పట్నుంచి ఆరోగ్య సేవల్లో నాణ్యత ప్రమాణాలను వేగంగా మెరుగుపర్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా, ప్రభుత్వ లక్ష్యాల మేరకు, వైద్య ఆరోగ్య శాఖ సూచనల ప్రకారం ఆస్పత్రిలో వైద్య సేవలను వై.శ్రీనివాసులు మెరుగుపర్చారు. మరోవైపు పేదలకు, రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా మెరుగైన సేవలు అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెడుతున్నారు

# ఎమ్మెల్యే లాస్య ఇకలేరు

# రోడ్డు ప్రమాదంలో మృత్యువాత


## ఆ తల్లి "గీత మార్చిన బ్రహ్మ" గత ఏడాది భర్త, నిన్న బిడ్డ

**కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యేలు ప్రమాదాలతో ముగింపు, పెద్ద గొప్పగా స్థిరపడిన వారు ఎవరు లేరు.**

- అవుటర్ రింగ్ రోడ్డు లో ఘోర ప్రమాదం
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య మృతి
- లాస్యను వెంటాడుతున్న వరుస ప్రమాధాలు
- మూడో ప్రమాదంలో ప్రాణాలి కోల్పోయిన వైనం
- సీట్ బెల్ట్ పెట్టుకోలేదు, మితిమీరన వాహనం వేగం
- పోస్టుమాటంతో బయటపడిన ప్రమాద స్థాయి,18 చోట్ల గాయాలు









కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నూట పంతొమ్మిది స్థానాల్లోపిన్న వయస్సు ఎమ్మెల్యేల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఒకరు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కంటోన్మెంట్ సెగ్మెంట్ నుంచి భారాసా ఎమ్మెల్యే గా గెలుపొందారు.తాను గెలిచి 54రోజులు గడుస్తున్న నేపథ్యంలో యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉదయం 5 గంటల సమయంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి రెండు కార్లలో వెళ్లి సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో మిస్కిన్ షా బాబా దర్గాను సందర్శించుకొని తిరిగి హైదరాబాద్ కు వస్తున్న సమయంలో ఎమ్మెల్యే లాస్యనందిత కారు మారుతీ ఎక్స్ ఎల్ 6, నెంబర్: టిఎస్ 09-జీజీ-టీ/ఆర్ -1955 గలవాహనంలో అవుట్ రింగ్ రోడ్డులో ప్రయాణం చేస్తున్నారు.ఈ సమయంలో ఎమ్మెల్యే లాస్యనందితకి అల్పాహారం తినాలని శామీర్ పేట వద్ద ఓఆర్ఆర్ ఎక్కి, సంగారెడ్డి వైపు వస్తుండగా సుల్తాన్ పూర్ టోల్ ప్లాజా దాటిన తర్వాత సుమారు 05:10 గంటల సమయంలో డ్రైవర్ ఆకాష్ ఆకస్మాత్తుగా నిద్రమత్తులోకి జారుకోవడం వలన డ్రైవింగ్ పై నియంత్రణ కోల్పోయి ఎడమ వైపు ఉన్న ఓఆర్ఆర్ మెటల్ బీమ్ కు బలంగా ఢీ కొనడం వలన ఎమ్మెల్యే లాస్యనందిత అక్కడికక్కడే మృతి చెందినట్లుప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.సంఘటన స్థలంలోఎమ్మెల్యే మృత్యువాత పడడండ్రైవర్ ఆకాష్ అపస్మారక స్థితిలో ఉండడంతో వెంటనే హుటాహుటిన మధీనగూడలో ఉన్న శ్రీకర్ ఆస్పత్రి కి తరలించి సంగారెడ్డి పోలీసులు.ప్రమాదానికి గురైన ఆమే అక్కికక్కడే మరణించారని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రమేష్ తెలిపారు.కాగా తనతో పాటు కారులో మరొకరు ప్రయాణం చేస్తున్నారు. ఆకాష్ కు తీవ్ర గాయాల కావడంతో వైద్య చికిత్స కోసం ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు .

**కారులో ఎంత మంది ప్రయాణం చేశారు?**

ఉదయం ఐదు గంటలకు కారులో వెల్లిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ప్రమాదానికి కారణావలు ఏంటీ అన్న ప్రశ్న అందరిలో మెదులుతోంది.సెక్యూరిటీ ని వదిలి ఒంటరిగా వెల్లాల్సిన అవసరం ఏముంది? కారులో ఇద్దరు ఉన్నారా ? లేక ముగ్గురు ఉన్నారా? అన్నది కూడా ప్రశార్థకంగా మారింది. కారులో మొత్తం ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం కానీ ప్రమాదం జరిగే సమయానికి వాహనంలో ఇద్దరు ఉన్నారు. వారిలో ఎమ్మెల్యే లాస్య ఒకరు కాగా డ్రైవర్ ఆకాష్ తో మరొకరు. మూడో వ్యక్తి ఎవరు అన్నది ప్రశ్నార్థంగా మారింది. లాస్య తన అక్క కూతురు ఒకరు తనతో పాటు వాహనంలో ప్రయాణం చేసింది, కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత ఆ అమ్మాయి లాస్య కారులోంచి దిగి మరో కారులోకి చేరుకుంది. ఆతర్వాత కొద్ది నిమిషాల్లోనే లాస్య కారు ప్రమాదానికి గురి కావడంతో ఆ చిన్నారి ప్రాణాలతో బయటపడింది.

లాస్యకు ప్రాణ సంకటంగా ఆకాష్? ఆకాష్ లాస్య నందితకు దూరపు బందువా ? కాగా ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆమెవద్ద డ్రైవర్ గా పని చేసేందుకు వచ్చినట్లు సమాచారం.గతం లో లాస్య వద్ద పనిచేసిన అనీల్ ఆమె గెలుపు కోసం పనిచేశాడు.గెలిచిన తర్వాత ఉన్నపలంగా దూరం కావడంతో ఆమెకు కష్టాలు మొదలయ్యాయి.అందుకు కారణం ఆకాష్ అని లాస్య సమీపస్తులు చర్చించుకుంటున్నారు.ఆశాష్ రాకతో లాస్య షెడ్యూల్ మొదలు అన్ని తానే చూసుకోవడం ప్రారంభించారు. అంతే అన్ని తానయ్యాడు. కానీ తన వల్ల నష్టం జరుగనుందన్న విషయాన్ని మాత్రంతెలుసుకోలేకపోయింది. అంతలోనే తన ప్రాణాలు కోల్పోయింది.

ఒక వైపు పీఏగా మరో వైపు డ్రైవర్ గా పనిచేస్తున్న ఆకాష్ తీరుతో ప్రమాదాలు కొనితెచ్చుకుంది.నల్లగొండ జిల్లాలో నిర్వహించిన కేసీఆర్ సభకు హాజరైన లాస్య తిగురుప్రయాణంలో టోల్ గెట్ వద్ద కారు ప్రమాదానికి గురైంది, స్వల్ప గాయాలతో లాస్య బయటపడింది.అంతకు ముందు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో మాజీ హైదరాబాద్ మేయర్ పుల్లారెడ్డి నివాసం ఎదురుగా ఉన్న ఓ ప్రయివేట్ ఆశుపత్రి కార్యక్రమానికి హాజరైన ఆమె లిఫ్ట్ లో ప్రయాణం చేస్తుండగా ఒక్కసారిగా కిందకు పడిపోయింది. అప్పుడు ప్రాణాలతో క్షేమంగా బయటికి వచ్చింది. కానీ మూడోసారి మాత్రం ఆ ప్రమాదం తన ప్రాణాలను బలితీసుకుంది. అందుకు కారణం వాహనం అత్యంత వేగంగా దూసుకుపోవడమే అని ఆ ప్రమాద స్థలంలో వాహనం నుజ్జునుజ్జైన తీరును చూస్తే అర్థమవుతుంది.

### అలోఖ్య మాటలు..

అలోఖ్య పదేళ్ళచిన్నారి.స్కూల్ లో చివరి రోజు, సెలువులు రావడంతో,లాస్య నందితతో కలిసి కారులో ప్రయాణం చేయాల్సి వచ్చింది. కానీ కొన్ని కారణాలతో ఆ అలోఖ్య లాస్య కారులో నుండి దిగి మరోకారులోకి చేరింది. ఇలా కారు దిగిమరో కారులో చేరిన తర్వాత లాస్య కారు స్పీడ్ పెరగడం రయ్యిమంటు దూసుకుపోయింది. అంతలోనే ఉహించని ప్రమాదం చోటుచేసుకుని ప్రాణాలే కోల్పోయింది.

### పంచమానాలో తేల్చిన ప్రమాదం..

ఉదయం ఐదుగంటలు ఇంటి నుండి అవుట్ రింగ్ రోడ్డు వెల్లేందుకు లాస్య కారులో ప్రయాణమైంది.ఇంటి నుండి బయలుదేరిన కొన్ని గంటల్లోనే ఆమె కారు ప్రమాదానికి గురైంది.అవుటర్ రింగ్ రోడ్డు రోలింగ్ కు బలంగా ఢీ కొట్టడం తో ఆమె ప్రాణాలు కోల్పోయింది.ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో లాస్య మెడకు తీవ్ర గాయం జరిగింది.రక్తస్రావం తీవ్రంగా కావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది.కారులో ప్రయాణం చేస్తున్న లాస్య నందింత సీట్ బెల్ట్ పెట్టుకోలేదని సమాచారం,కాగా ప్రమాదంలో ఆమె ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. తలకు బలమైన గాయం కావడం, శరీరంలో ఎముకలు స్వలంగా విరిగిపోయాయని పోస్ట్ మార్టం నివేధికలో తేలింది. ఈ కారణంగా ఆమె ప్రాణాలు కోల్పోయిందని గాంధీ ఆసుపత్రిలో నిర్వహించి వైద్యులు పంచనామాలో తేలింది.

### మాజీమంత్రుల చొరవ, నివాళ్ళు..

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వార్త తెలుసుకున్న భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు ప్రమాద స్థలానికి చేరుకుని లాస్యకు వైద్యం అందించేందుకు ఆసుపత్రికి తరలించారు. కానీ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ లు ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయిందని నిర్ధారించారు.గాయపడిన మరో వ్యక్తి ఆకాష్ ను ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తున్నారు. కాగా ఆకాష్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరో 24 గంటలు గడిస్తేకానీ పరిస్థితిని చెప్పలేమన్నారు. హరీష్ రావు తోపాటు సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇతరులు చొరతీసుకుని లాస్య నందిత పార్థీవ దేహాన్ని పోస్ట్ మాటం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తర్వగా పంచనామ నిర్వహించి మృతదేహాన్ని కంటోన్మెంట్ లోని లాస్య నందితి ఇంటికి తీసుకురావడంతో బీఆర్ఎస్

అధ్యక్షుడు గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర రావు లాస్య నందిత కి నివాళులర్పించారు.అలాగే ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాసరెడ్డి,పల్లే రాజేశ్వర్ రెడ్డి,

మాధవరం కృష్ణ రావు, దానం నాగేందర్, ముఠా గోపాల్, ఎంపీ సంతోష్ రావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,లక్ష్మా రెడ్డి, సుధీర్ రెడ్డి, సత్యవతి రాథోడ్,

తీగల కృష్ణారెడ్డి, మహ్మద్ అలీ,

విజయరామారావు, ఎమ్మెల్సీ కవిత ఇతరులు ఆమె పార్థీవ దేహానికి నివాళ్ళు అర్పించారు..

### లాస్య నందిత మృతి బాధకరం.మంద కృష్ణమాదిగ..

యువ ఎమ్మెల్యే రాజకీయాల్లో ఎదుగుతున్న సమయం లో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. సాయన్న రాజకీయ వారసురాలిగా ప్రజల్లో నిలిచి ఎన్నికల్లో గెలిచిన ఆమె కేవలంరెండు నెలల్లోనే ఇలా అసువులు బాయడం దళితులకు తీరని లోటన్నారు. తండ్రి సాయన్న మరణించి ఏడాది తర్వతా ఆమె చనిపోవడంతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

### ఎమ్మెల్యే లాస్యకు నివాళులు అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం తరపున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాంధీ ఆస్పత్రికి చేరుకుని ప్రమాదం ఎలా చోటు చేసుకుందో వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పక్కనే ఉన్న సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంత్రికి జరిగిన రోడ్డు ప్రమాదం విషయం వెల్లడించారు.తరువాత సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదంలో చనిపోయిన బిఆరెఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత పార్థివదేహంవద్ద నివాళులర్పించారు.

కాకగూడలో ఉన్న ఎమ్మెల్యే లాస్యనందిత నివాసం నుంచి మొదలైన అంతిమ యాత్రలో తాజా మాజీ మంత్రి హరీష్ రావు తోపాటు బిఆరెఎస్ సినియర్ నాయకులు పాడెమోశారు.అంతిమ యాత్రలో భారీగా బిఆరెఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.చివరికి మారేడ్ పల్లి లో ఉన్న హిందూ స్మశాన వాటికలో ప్రభుత్వ లాంఛనాలత్ ముగించారు.

### అంతిమ యాత్రలో పాల్గొన్న కంటోన్మెంట్ బిఆరెఎస్ నేతలు..

జక్కుల మహేశ్వర్ రెడ్డి, గజ్జెల నాగేష్,ఎర్రోళ్లశ్రీనివాస్,టి.ఎన్. శ్రీనివాస్, ఎం.ఎన్.శ్రీనివాస్, చిక్కడపల్లి మల్లేష్, నర్సింహా ముదిరాజ్, సంతోష్ యాదవ్, వేంకటేశ్వర్, తేలుకుంట సతీష్, పెంట శ్రీ హరి, కిరణ్, మహంకాళి శ్రావణ్, సాయి, శ్రీకాంత్, గౌరీ శంకర్, భాస్కర్ ముదిరాజ్,గంగుబాయ్, శ్యాం కుమార్, భాగ్యశ్రీ, శ్రీధర్, విజయ్,

కె.బి.శంకర్, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గుమ్మడి వితల వెన్నెల, నాగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి, బిజెపి కంటోన్మెంట్ నాయకులు శ్రీ గణేష్ తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# నల్గొండ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడిగా జ్ఞానేంద్ర ప్రసాద్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మానవ హక్కుల సంరక్షణ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా వై. జ్ఞానేంద్ర ప్రసాద్‌ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శివానందం ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం నాడు రాష్ట్ర కార్యాలయంలో సంబంధించిన నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా పరిధిలో సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శివానందంకు వై. జ్ఞానేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు..

## ఆదివారం గంగపుత్ర వివాహ పరిచయ వేదిక

- నగర గంగపుత్ర సంఘం, అప్జల్ గంజ్ లో కార్యక్రమం
- గంగపుత్ర యువతీ యువకులకు సువర్ణ అవకాశం
- తల్లిదండ్రులతో కలిసి హాజరుకావాలన్న సంఘం నేతలు
- ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ అప్జల్ గంజ్ పరిధిలోని నగర గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గంగపుత్ర వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నారు. ఈ మేరకు తెలంగాణలోని గంగపుత్ర యువతీ యువకులకు సువర్ణ అవకాశం అని సంఘం నేతలు అంటున్నారు. ఫిబ్రవరి 25న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి గంగపుత్ర యువతకు వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేశామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని



కోరుతున్నారు. ఉదయం 10 గంటల వరకు నగర సంఘం కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని సంఘం నేతలు సూచిస్తున్నారు. ఆశావహులు తమతో పాటు ఫోటో, బయోడేటాను తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు.

## శ్రీశైలంలో సాంప్రదాయబద్ధంగా గిరిప్రదక్షిణ అమ్మవారికి లక్షకుంకుమార్చన





శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైల మహక్షేత్రంలో సాయంత్రానికి మాఘశుద్ధ పౌర్ణమిని ఘడియలు రావడంతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవారి శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని దేవస్థానం ఘనంగా నిర్వహించింది సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులనుజేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తరువాత శ్రీస్వామి అమ్మవార్లను ధర్మప్రచార రథంలో ఊరేగింపుగా గిరిప్రదక్షణ కార్యక్రమాన్ని ఆలయ ఈవో పెద్దిరాజు అర్చకులు ప్రారంభించారు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆలయ రాజగోపురం నుంచి ప్రారంభమై గంగాధర మండపము, అంకాళమ్మ ఆలయం, నందిమండపము, గంగాసదనము ,బయలు వీరభద్రస్వామి ఆలయం పంచమఠాలు, మల్లమ్మ కన్నీరు పుష్కరిణి వద్దకు చేరుకొని తిరిగి నంది మండపము మీదుగా ఆలయ మహద్వారము చేరుకోవడంతో శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం ముగిసింది క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు ఈ గిరి ప్రదక్షిణలో వందలాది మంది భక్తులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు గిరి ప్రదక్షిణ ముగిసిన అనంతరం.

అమ్మవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రానికి మాఘశుద్ధ పౌర్ణమి ఘడియలు రావడంతో శ్రీ భ్రమరాంబికాదేవి అమ్మవారికి లక్షకుంకుమార్చన నిర్వహించారు ఈ లక్షకుంకుమార్చనలో భక్తులు పరోక్షసేవగా కూడా పాల్గొనే అవకాశం దేవస్థానం కల్పించడంతో భక్తులు పరోక్షసేవలో కూడా పాల్గొన్నారు ఈ లక్ష కుంకుమార్చనలో ముందుగా పూజాసంకల్పం కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజను నిర్వహించి అర్చకులు, వేదపండితులు లక్షకుంకుమార్చన జరిపించారు ఈ పూజకైకర్యాలలో ఆలయ ఈవో పెద్దిరాజు దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

# తెలుగు రాజకీయాల్లో రాజనీతి చాణక్యుడు ఎర్రబెల్లి రజనీకాంత్

**- ఏపీ, తెలంగాణలో పార్లమెంట్, ఏపీ ఎన్నికల్లో సర్వే ఫలితాలు - క్యాండిడేట్ విజయం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా కృషి**
**- అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ఖచ్చితమైన సలహాలు, సూచనలు - సైంటిఫిక్ విధానాలతో ఎమ్మెల్యే, లోక్‌సభ అభ్యర్థుల గెలుపు**

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** హైదరాబాద్ కేంద్రంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పల్లె నుంచి పట్టణం దాకా, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎలక్షన్ నిర్వహణలో రాజనీతి స్ట్రాటజీస్ పేరుగాంచింది. దేశవ్యాప్తంగా ఐపాక్ సంస్థ చీఫ్ ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఎంత పేరు తెచ్చుకున్నారో, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వ్యూహకర్తగా ప్రముఖ ఎలక్షన్ స్ట్రాటజిస్ట్ ఎర్రబెల్లి రజనీకాంత్ అంతకంటే ఎక్కువ పేరు తెచ్చుకోవడం గమనర్హం.

### ప్రజాప్రతినిధులకు వరం రాష్ట్ర సేవలు ..

సర్పంచ్ నుంచి కార్పోరేటర్ వరకు, ఎంపీటీసీ నుంచి జడ్పీటీసీ వరకు, ఎమ్మెల్యే నుంచి ఎంపీ వరకు, మంత్రి నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రముఖ రాజకేయ నేతలతో పాటు కొత్తగా ఎన్నికల కదనరంగంలోకి దిగే ఆశానహులు, అభ్యర్థులు అందరికీ వాస్తవ పరిస్థితులపై సర్వేలు, ఫలితాలు, ఎన్నికల వ్యూహ ప్రతి వ్యూహాలను అందించే సంస్థల్లో రాజనీతి స్ట్రాటజీస్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది.

### రజినీకాంత్ వ్యూహ చతురత..

ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ప్రజల మద్దతును కూడగట్టి గెలవగలిగారు. ఇందులో రాష్ట్ర పాత్ర అనిర్వచనీయం. ప్రజాస్వామ్యబద్దంగా ప్రజా నాడిని సదరు పోటీ చేసే అభ్యర్థికి అందించి ప్రజల మనస్సును చురగొనే విధంగా సలహాలు సూచనలు అందించి అభ్యర్థి విజయంలో ప్రధాన పాత్ర పోషించే స్థాయికి రాష్ట్ర ఎదగడం కొసమెరుపు. ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చాణక్యుడిగా మారారు ఎర్రబెల్లి రజనీకాంత్. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పాటు ఏపీలో అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. అయితే తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటికే ఎంతో మంది ఎమ్మెల్యే, ఎంపీ కావడంలో సలహాలు, సూచనలు, వ్యూహాలు అందించిన ఎలక్షన్ స్ట్రాటజీ సంస్థ రాజనీతి రాష్ట్ర పేరు ప్రస్తుతం తెలంగాణ ఏపీల్లో మారోమోగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రముఖ ఎన్నికల సర్వే సంస్థ, పొలిటికల్ మేనేజ్ మెంట్ ఆర్గనైజేషన్ రాజనీతి స్ట్రాటజీస్ తాజా సర్వే కోసం తెలుగు ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. ఇప్పటికీ ఆయా అభ్యర్థులు నియోజకవర్గాల్లో ప్రచార పర్వంలో దూసుకెళు న్నారు. పలు పొలిటికల్ సర్వే సంస్థలు సైతం ఎప్పటికప్పుడు తమ సర్వేలకు, వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ఈ కోవలో రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ ముందు వరుసలో నిలుస్తోంది. ప్రజా నాడి, ఓటర్ మూడ్ తెలుసుకునేందుకు, విశ్లేషణలను సైతం రాష్ట్ర సంస్థ అందిస్తోంది.

**ఎర్రబెల్లి రజనీకాంత్ కచ్చితమైన ఫలితం ..**

1. 2018 తెలంగాణ ముందస్తు ఎన్నికలు
2. 2019 సాధారణ ఎన్నికలు (పార్లమెంట్)
3. 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికలు
4. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
5. తాజాగా 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికలు
6. 2024 సార్వత్రిక ఎన్నికలు

### పార్లమెంట్ సమరంలో జాతీయ పార్టీలు..

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల సమరం కాస్త బీజేపీ వర్సెస్ కాంగ్రెస్'గా మారనుంది.
రెండు జాతీయ పార్టీలు తుది రేసులో నిలవనున్నాయి. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్, బీజేపీ జాతీయ పార్టీలుగా సాగింది.

### పార్టీ శ్రేణుల బలమెంత..

ఇప్పుడు ఏ పార్టీ క్షేత్ర స్థాయిలో ప్రజల్లో బలంగా ఉంది. మరోవైపు ద్వితీయ తృతీయ శ్రేణి నాయకత్వం పనితీరు ఎలా ఉంది, ఇదే సమయంలో ఆయా పార్టీల శ్రేణులు ప్రజా అభిమానాన్ని చురగొన్నారా, లేక చతికిలబడ్డారా అనే అంశాలపై సర్వే సంస్థలు చేపట్టే సర్వేపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అనుభవం కలిగిన, ప్రజల నమ్మకం పొందిన రాజకీయ సర్వేల సంస్థల ఫలితాల కోసం అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర సంస్థ తన సర్వే ఫలితాల ఆధారంగా ఖచ్చితమైన రిజల్ట్ వెల్లడించింది. ఈ సందర్భంగా రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ సీఈఓ , ఫౌండర్ చైర్మన్ ఎర్రబెల్లి రజనీకాంత్ పలు ఆసక్తికరమైన విషయాలను ఇటీవలే పంచుకున్నారు.

### నేటి రాజనీతి ఎగ్జిట్ పోలే రేపటి ఎగ్జాక్ట్ పోల్..

రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) సంస్థ పొలిటికల్ మేనేజ్ మెంట్ చేయడంలో, సర్వేలు చేపట్టడంలో అత్యంత అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, విశ్వసనీయత కలిగిన సంస్థగా పేరు గడించిందని సీఈఓ రజనీకాంత్ తెలిపారు.

### తెలంగాణ, ఏపీలో శాంపిల్స్ సేకరణ ..

ఎన్నికల సర్వేలు, అభ్యర్థుల భవితవ్యం కోసం అనేక అంశాలను



పరిగణలోకి తీసుకుని, ఫలితాలపై అంచనాలు రూపొందించి అభ్యర్థుల విజయావకాశాలను స్పష్టంగా చెప్పామన్నారు ఎర్రబెల్లి రజనీకాంత్. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక సర్వేలు నిర్వహించి లక్షల్లో శాంపిల్స్ సేకరించామన్నారు. ఫలితంగా అభ్యర్థుల విజయావకాశాలను ఎప్పటికప్పుడు అంచనా వేయగలిగామన్నారు.

### రాష్ట్ర ఎగ్జిట్ ఫలితాలు ష్యూర్...

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 56 స్థానాలకు 5 సీట్లు ప్లస్ లేదా మైనస్, బీఆర్ఎస్ పార్టీకి 45 స్థానాలకు 5 సీట్లు అటు ఇటుగా, భాజపాకి 10 స్థానాలకు 2 సీట్లు ఎక్కువ, తక్కువగా, ఎంఐఎం పార్టీకి 7 స్థానాలకు 7 స్థానాలని, ఇతరులకు 1 సీటు వస్తుందని చెప్పామన్నారు. దీంతో డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడి కాగానే కాంగ్రెస్ పార్టీకి 61 స్థానాలకుపైగా, బీఆర్ఎస్'కు 39 స్థానాలు, బీజేపీకి 8 స్థానాలు, ఎంఐఎంకు 7 స్థానాలు వచ్చాయని గుర్తు చేశారు. సీపీఐకు ఒక స్థానంలో గెలుపొందిందన్నారు.

### అంతా సైంటిఫిక్ విధానంలోనే ..

ఎన్నికల ప్రజా తీర్పులో రాష్ట్ర రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ ప్రజా నాడిని ఒడిసి పట్టగలిగిందని, అత్యంత శాస్త్రియతతో చేపట్టిన సర్వేలు, ఎగ్జిట్ పోల్స్, జనం నాడి అంకెలతో సహా అక్షరాల నిజమయ్యాయన్నారు. మరోవైపు ఎన్నికల నిర్వహణలో, సర్వేలు చేసి వాటిని విశ్లేషించి క్రోడీకరించడంలో తమ సంస్థ అనుభవం అత్యంత విశ్వసనీయమైందని ఎర్రబెల్లి రజనీకాంత్ అన్నారు.

# ప్రగతినగర్‌లో విరాసత్ వెజ్ రెస్టారెంట్ ప్రారంభం

కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విరాసత్ ప్యూర్ వెజ్ రెస్టారెంట్ ను శుక్రవారం బిగ్ బాస్ 3 ఫేమ్, నటి అశురెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన పలు రకాల ఫుడ్ ఐటమ్స్ ను అశు రెడ్డి స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇక్కడ ఫుడ్ ఐటమ్స్ ఎంతో రుచిగా ఉన్నాయని అభినందించి, ప్రగతి నగర్ వాసులు విరాసత్ వెజ్ రెస్టారెంట్ ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు చరణ్, శివకృష్ణ, జయంత్ చౌదరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు: సీఎం రేవంత్ రెడ్డి

- సమ్మక్క సారలమ్మ జాతర కు కోటి 50 లక్షల మంది భక్తులు. - సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి.
- 60 రోజుల్లో 25 వేల మంది యువతకు నియామక పత్రాలు అందించాం.
- యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు 2 వేల కోట్లతో 65 ఐటిఐ లలో శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి
- ఫిబ్రవరి 27న ప్రియాంక గాంధీ చేతులు మీదుగా మరో రెండు గ్యారెంటీలు.
- మేడారం మహా జాతరలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి






మేదారం (ప్రశ్న న్యూస్ )సమ్మక్క సారలమ్మ అందించిన పోరాట స్ఫూర్తితో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గత సంవత్సరం ఫిబ్రవరి 6 న హాత్ సే హాత్ జోడయాత్ర ఇక్కడి నుంచే ప్రారంభించామని, అమ్మవార్ల దయతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మేడారం మహా జాతరలో కొలువు తీరిన సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు. మేడారం మహా జాతరలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని అమ్మవార్లను ప్రార్థించామని, మన రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని కోరుకున్నామని అన్నారు. మేదారం ప్రాంతం తనకు ముందు నుంచి వ్యక్తిగతంగా తనకు చాలా దగ్గరగా అనుబంధం ఉన్న ప్రాంతమని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో అనేక కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించడం జరిగిందని, గత సంవత్సరం ఫిబ్రవరి 6 న హాత్ సే హాత్ జోడో యాత్ర ఇక్కడి నుంచే ప్రారంభించామని, అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని.పాలకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పేదల పక్షంగా తల్లి కూతుర్లు సమ్మక్క సారలమ్మ వీరోచిత పోరాటం చేశారని, అదేవిధంగా గత పది సంవత్సరాల నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచడం జరిగిందని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేడారం మహా జాతర నిర్వహణకు 110 కోట్ల ప్రత్యేకంగా మంజూరు చేసి భక్తులకు ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.దక్షిణ కుంభమేళాగా పేరు పొంది కోటి 50 లక్షలకు పైగా భక్తులు వచ్చే మేడారం మహా జాతరకు జాతీయ పండుగగా గుర్తించాలని, ఈ జాతరకు ప్రధానమంత్రి సైతం పాల్గొనాలని, ఆ దిశగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషి చేయాలని సీఎం రేవంత్ కోరారు. ఆడబిడ్డలకు ప్రయాణ ఖర్చులు ఉండకుండా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇప్పటివరకు దాదాపు 18 కోట్ల జీరో టికెట్స్ మహిళలకు ఉచిత ప్రయాణం కింద అందించామని అన్నారు. మేడారం మహా జాతర కోసం 6,000 బస్సులు ప్రత్యేకంగా వేయడం జరిగిందని, ఇందులో సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామని ప్రభుత్వ పాలన చేపట్టిన 60 రోజుల వ్యవధిలో 25 వేల మంది యువతకు నియామక పత్రాలు అందించామని, మార్చి రెండున లాల్ బహదూర్ స్టేడియంలో మరో 6 వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ప్రైవేటు సెక్టార్లో మంచి ఉపాధి అవకాశాలు లభించే దిశగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 ఐటిఐ లను రెండువేల కోట్ల ఖర్చుతో నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తామని అన్నారు.నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రజల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించలేక పోయినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను వింటుంది వాటిని పరిష్కరిస్తుందని నమ్మకాన్ని ప్రజలలో కల్పించామని, ప్రజల ఎజెండా యే మా ఎజెండాగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తామని సీఎం రేవంత్ అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఫిబ్రవరి 27న మరో రెండు గ్యారెంటీల అమలు ప్రారంభిస్తామని, ప్రియాంక గాంధీ చేతుల మీదుగా పేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహ వినియోగానికి ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. మేడారం మహా జాతర తర్వాత ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మంత్రులచే కమిటీ ఏర్పాటు చేస్తామని, ఇక్కడ ఉన్న ఆదివాసి గిరిజనులతో సంప్రదించి వారి సంప్రదాయాల ప్రకారం శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క). టూరిజం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ విప్ మురళి నాయక్, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి జాతర ప్రత్యేక అధికారులు శరత్. ఆర్వి కర్ణన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.ఐటీడీఏ పీవో అంకిత్,ఎస్పీ శబరిష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలివిలేని వారే అలాంటి వ్యాఖ్యలు చేస్తారు

అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు. వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు."ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష, ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు. వాళ్లు కేవలం తమను పొగిడే వాళ్లనే ఇష్టపడతారు. రామ మందిర ప్రారంభోత్సవం జరిగినప్పటి నుంచి యూపీ ప్రజలను ఇష్టపడటం లేదు. నాకు అస్సలు అర్థం కావటం లేదు కాంగ్రెస్ పార్టీ ఎందుకు రాముడిపై అంత ద్వేషం పెంచుకుంటుందో?. వాళ్లు తమ కుటుంబం, ఓటు బ్యాంకును తప్ప ఏమి చూడరు" అని ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితురాలిగా కవిత

పంపించింది. ఈ నెల 26న విచారణకు రావాలని సెక్షన్ 41ఏ కింద కవితకు నోటీసులు ఇచ్చింది సీబీఐ. అయితే ఇన్ని రోజులు ఈడీ విచారణలకు డుమ్మా కొట్టిన కవిత ఇప్పుడు సీబీఐ విచారణకు కూడా డుమ్మా కొట్టనుంది. అయితే నోటీసులు, విచారణ విషయంలో సుప్రీం కోర్టు నుంచి స్పష్టమైన తీర్పు వచ్చేంత వరకు తాను విచారణకు హాజరుకాబోనంటూ ఇప్పటికే కవిత తేల్చి చెప్పింది. కాగా ఇప్పుడు సీబీఐ ఇచ్చిన నోటీసులకు కూడా వెళ్లనంటున్నారు కవిత. ఇదిలా ఉంటే ఈడీ నోటీసుల కేసుపై ఈనెల 28న సుప్రీం కోర్టులో విచారణ ఉన్న నేపథ్యంలో సీబీఐ విచారణకు కవిత గైర్హాజరుకానున్నారు. అయితే ఇది ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో గతంలో కవితను సీబీఐ అధికారులు ఇంటి వద్దే విచారించారు.ఇదిలా ఉంటే ఈ కేసులో ఇప్పటికే కీలక నిందితులు అప్రూవర్లుగా మారిపోయారు. కాగా వాళ్లు ఇచ్చిన స్టేట్ మెంట్ల ఆధారంగా చేసుకుని కవితను నిందితురాలిగా పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అయితే మాగుంట రాఘవ, శరత్ చంద్రా రెడ్డి, కవిత పీఏ అశోక్ కౌశిక్ అప్రూవర్లుగా మారిపోయిన విషయం తెలిసిందే. ఇందులో కవిత పీఏ అశోక్ కౌశిక్ ఈ కేసుకు సంబంధించిన సంచలన విషయాలను న్యాయమూర్తి ముందు బయటపెట్టినట్లు తెలుస్తోంది. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు స్టేట్ మెంట్ ఇచ్చినట్లుగా సమాచారం అందుతోంది. దీంతో కవితతో పాటు అశోక్ కౌశిక్‌ని కూడా సీబీఐ నిందితులుగా పరిగణిస్తోంది. దీంతో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇప్పుడు ఏం జరగబోతుందని సర్వత్రా ఉత్కంఠం మారింది. అయితే సీబీఐ ఇచ్చిన నోటీసులతో లిక్కర్ స్కాం కేసులో కవిత చుట్టూ ఉచ్చు గట్టిగానే బిగుసుకున్నట్లు అర్థమవుతోంది. విచారణకు హాజరైతే సాక్ష్యాలతో సహ విచారణ జరిపి అరెస్ట్ చేస్తారన్న ప్రచారంతో పాటు విచారణకు హాజరుకాకపోయినా పరిణామాలు తీవ్రంగానే ఉండనున్నాయని చెప్తున్నారు విశ్లేషకులు. కాగా కవితకు న్యాయనిపుణులు ఎలాంటి సలహాలు ఇస్తున్నారు, ఎలాంటి స్టెప్ వేయనున్నారన్నది వేచిచూడాల్సిందే.

# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

బదిలీ చేశారు. సిద్ధిపేట నూతన కలెక్టర్ గా కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని నియమించించారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అలాగే వరంగల్ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్యతలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో భారీగా బదిలీలు చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఒకేచోట పని చేస్తున్న వారికి ప్రభుత్వం స్థానచలనం కలిగిస్తోంది. వారిని వేర్వేరు స్థానాలకు బదిలీ చేస్తోంది. ఎన్నికలు సమీపించిన సమయంలో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ బదిలీలు సంభవిస్తుంటాయి. ఇటీవల డీఎస్పీలను కూడా పూర్తి స్థాయిలో మార్చారు. దీనికి కొనసాగింపుగా- ఎక్సైజ్ శాఖలో బదిలీలకు పూనుకుంది ప్రభుత్వం. మున్ముందు ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారుల బదిలీలు కూడా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే నెల పదో తేదీలోపున ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం మారిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్ భారీగా అధికారుల బదిలీలు చేపట్టలేదు. సీఎస్‌గా బీఆర్ఎస్ హయాంలో నియమితలైన శాంతికుమారినే కొనసాగిస్తున్నారు. ఎన్నికల సంఘం డీజీపీగా రవిగుప్తాను నియమించడంతో ఆయననే కొనసాగిస్తున్నారు. బదిలీలు రాజకీయ పరమైనవి కావని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిబంధనల మేరకు బదిలీలు చేస్తున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న వారిని కూడా బదిలీ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జిల్లాలకు అత్యంత ముఖ్యమైన కలెక్టర్ల విషయంలో రేవంత్ రెడ్డి అత్యంత సమర్థులైన వారికే పోస్టింగ్ లు ఇవ్వాలని సీఎస్‌కు సూచిస్తున్నట్లుగా తెలుస్తోంది.

# వంద మంది విలన్ల కంటే చంద్రబాబు దుర్మార్గుడు

మనం మంచి చేస్తుంటే కోర్టులకు వెళ్లి రాక్షసుల్లా అడ్డుకున్నారని ఆరోపించారు. పేదలకు మంచి జరగకుండా కోర్టులో 1191 కేసులు వేశారు. చంద్రబాబు కుట్రలను అధిగమించి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామన్నారు.

### ఇళ్ల పట్టాలివ్వకుండా చంద్రబాబు అడ్డుకున్నారు

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటుందని చంద్రబాబు అంటున్నారని జగన్ ఆరోపించారు. ని కుట్రలు చేసి కూడా చంద్రబాబు ఇంకా బరితెగించి రాజకీయాల్లో ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు మోసం చేశారు. రుణమాఫీ పేరుతో పొదుపు సంఘాల మహిళలను చంద్రబాబు మోసం చేశారు. చంద్రబాబు 650 హామీలిచ్చి 10 శాతం కూడా అమలు చేయలేదు. చంద్రబాబు నిసిగ్గుగా కొత్త మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే పథకం ఒక్కటైనా ఉందా.? చంద్రబాబు లాంటి వారితో రాజకీయాలు భ్రష్టు పట్టాయి. ఏం మంచి చేశాడో చెప్పుకునేందుకు చంద్రబాబుకు ఏమీ లేవు.

### చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమంటున్నారు

మనం సిద్ధం అంటుంటే చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమంటున్నారు. కుప్పం నుంచే బైబై బాబు అంటున్నారు. చంద్రబాబును సమర్థించే వాళ్లు ఏపీలో లేని వాళ్లు మాత్రమే. చంద్రబాబు మాదిరి నాకు నాన్‌రెసిడెంట్స్ ఆంధ్రాస్ మద్దతు లేదు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండండి. దళారులు, బ్రోకర్లను నేను నమ్ముకోలేదు. దేవుడి ఆశీస్సులు, ప్రజలే నా నమ్మకమని ప్రసంగించారు. దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇ?ళ్ల పట్టాలు ఇచ్చాం. 58 నెలల కాలంలో పేదల బతుకులు మారాలని అడుగులు వేశాం. ప్రతీ అడుగు పేదల సంక్షేమం కోసం వేశామన్నారు. చరిత్రలోనే తొలిసారిగా పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ జరిగాయి. ఇళ్ల స్థలాలపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పిస్తున్నాం. పేదల కోసం పెత్తందారులపై అనేక పోరాటాలు చేశామన్నారు.

### రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు ఇస్తున్నాం

రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇవ్వడం వల్ల ఆస్తి మీద పూర్తి హక్కు ఉంటుందని సీఎం జగన్ తెలిపారు. భవిష్యత్‌లో రిజిస్ట్రేషన్లను క్యాన్సిల్ చేసే అవకాశం ఎవరికీ ఉండదు. రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వడం వల్ల కబ్జా చేసేందుకు కూడా వీలుపడదు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉండటం వల్ల సులభంగా బ్యాంక్ రుణాలు కూడా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17,005 జగనన్న కాలనీ లే అవుట్లు. 60వేల కోట్లతో 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు. రాష్ట్రవ్యాప్తంగా 71,811 ఎకరాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతోంది. మౌలిక సదుపాయాల కోసం ప్రతీ ఇంటికి లక్ష ఖర్చు చేశాం. అక్కచెల్లెమ్మలను లక్షాధికారులు కాదు మిలియనీర్లను చేస్తున్నాం. ప్రాంతాన్ని బట్టి ఇంటి స్థలం విలువ 2.5లక్షల నుంచి 15లక్షల వరకు ఉంటుంది. ఒంగోలులో పేదల ఇళ్ల కోసం 210 కోట్లతో భూమి కొనుగోలు చేశాం. మరో 21 కోట్లతో లేఅవుట్ల అభివృద్ధి చేశాం. ఒంగోలులో తాగునీటి కోసం రూ.334 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశాం. జగనన్న టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల కోసం రూ.247 కోట్లు ఖర్చు చేశాం' అని తెలిపారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న రేవంత్

వనదేవతలకు ప్రత్యేక పూజలు చేసేందుకు మేడారం వెళ్లిన రేవంత్ రెడ్డి అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27 వ తేదీ సాయంత్రం రెండు గ్యారెంటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ రెండు గ్యారెంటీలు ప్రారంభానికి ముఖ్య అతిధిగా హాజరవుతున్న కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ హాజరవుతారని తెలిపారు.

### మేడారానికి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం

నీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి గురించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించబోతున్నామని ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. త్వరలోనే 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే తీపికబురు చెబుతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలను సకాలంలో అందించేలా, ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని వివరించారు. పరిపాలనను గాడిలో పెడుతున్నామని సీఎం రేవంత్ చెప్పారు. ఒక్కరోజు కూడా సెలవు పెట్టకుండా పనిచేస్తున్నామన్నారు. జర్నలిస్టుల సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే మీడియా అకాడమీ ఛైర్మన్‌ను కూడా నియమిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నిపుణుల సూచనల మేరకు ముందుకెళ్తామన్నారు. మేడారం జాతర కోసం ఆరు వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. మహిళలకు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

### 200 యూనిట్ల లోపు విద్యు త్ వాడితే జీరో బిల్లు

మార్చి మొదటివారం నుంచి జారీచేసే విద్యుత్ బిల్లులకు సంబంధించి 200యూనిట్లలోపు వాడే అర్హులైన వినియోగదారులకు జీరో బిల్లులు ఇవ్వాలని అధికారులను ఇప్పటికే సీఎం ఆదేశించారు. అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించేందుకు వీలుగా విధివిధానాలను సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించిందని ఆరోగ్యశ్రీ వైద్య చికిత్సల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ గ్యారంటీలు అందుతాయి. రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించే పథకంలో 'ప్రభుత్వ సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా? లేక ఏజెన్సీలకు చెల్లించాలా? ఈ క్రమంలో వచ్చే అడ్డంకులు, ఇబ్బందులపై ఇప్పటికే అధ్యయనం పూర్తి చేశారు. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల్లో కార్డు నంబర్లు, విద్యుత్ కనెక్షన్ నంబర్ల తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయిన వారెవరైనా ఉంటే సవరించుకునే అవకాశం ఇవ్వనున్నారు. విద్యుత్ బిల్లుల కలెక్షన్ సెంటర్లు, సర్వీస్ సెంటర్లన్నింటా ఈ సవరణ ప్రక్రియ చేపట్టనున్నారు.

# తొలి జాబితా సిద్ధం

ఎన్నికల షెడ్యూల్ రావడానికి ముందే ఇప్పటికే ఎవరికి వారు ప్రచారం ముమ్మరం చేసిన ఇరు పార్టీలు ఇక అభ్యర్థుల ఎంపిక, ఏ స్థానాల్లో ఎవరు పోటీ చేయాలనే దానిపై ఒక నిర్ణయానికి వచ్చేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలోనే చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లు విడిగా అమరావతికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే నేడు కూటమి తరఫున పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి తొలి జాబితాను విడుదల చేస్తారు అనే ప్రచారం జోరందుకుంది. మరోవైపు ఈ రెండు పార్టీలు కలిసి ఈ నెల 28 వ తేదీన తాడేపల్లిగూడెంలో ఉమ్మడిగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు, ఉమ్మడి కార్యాచరణను వేగవంతం చేసేందుకు తెలుగుదేశం-జనసేన పార్టీలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం చంద్రబాబు నాయుడు, లోకేశ్ హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి చేరుకున్నారు. ఇక అదే సమయంలో పవన్ కల్యాణ్ కూడా విడిగా అమరావతికి చేరుకున్నారు. దీంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రకటనపై ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శనివారం కూటమి మొదటి జాబితాను ప్రకటించే అవకాశముందని ఆంధ్ర రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటివరకు తెలుగుదేశం గానీ, జనసేన గానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు తెలుగుదేశం-జనసేన కూటమిలో బీజేపీని కూడా కలుపుకోవడంతో చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. అందువల్లనే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పూర్తి జాబితా ఇంకా సిద్ధం కాలేదని సమాచారం. బీజేపీతో సంప్రదింపులు పూర్తయ్యేలోపు మొదటి జాబితాను విడుదల చేస్తే కార్యకర్తల్లో ఉత్సాహం వస్తుందని రెండు పార్టీలు భావిస్తున్నాయి. ఇక ఈ నెల 28 వ తేదీన తాడేపల్లిగూడెం వేదికగా తెలుగుదేశం-జనసేన భారీ బహిరంగ సభ కోసం ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. అయితే అప్పటిలోగా బీజేపీతో పొత్తు ఉంటుందా లేదా అనే విషయంపై స్పష్టత వచ్చే అవకాశముందని ఇరు పార్టీల నేతలు అంచనా వేస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

**శంషాబాద్** ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 17 ఎంపీ స్థానాలను గెలిచి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇద్దామని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణలో ఈసారి పార్లమెంట్ ఎన్నికలు అవినీతి కాంగ్రెస్, బీఆర్ఎస్ తో పాటు దేశభక్తుడైన నరేంద్ర మోడీకి మధ్యన జరుగుతున్న పోరు అని ఆయన అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నిర్వహించిన విజయసంకల్ప యాత్రలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో పాటు బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ పాల్గొన్నారు. మైలార్దేవ్‌పల్లి నుండి మొదలైన విజయ సంకల్ప యాత్ర హైదర్గూడ నుండి బండ్లగూడ, సన్ సిటీ వరకు కొనసాగింది.మరోవైపు ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. దేశ ప్రజలంతా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరోసారి రుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# కరీంనగర్‌లో భారీ పేలుడు!

**కరీంనగర్** ఓ కుటుంబం ఇంట్లో దేవుడికి దీపం పెట్టి మేడారం జాతరకు వెళ్లింది. ఇంట్లోని వస్తువులకు నిప్పంటుకుని మంటలు చెలరేగగా కొంతమంది అక్కడికి చేరుకుని చూస్తుండగా మంటలకు ఇంట్లోని సిలిండర్ ఒక్కసారిగా పేలి పెద్దఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో ప్రజలంతా భయంతో పరుగులు తీశారు.

# చెరువులు, నాలాల కబ్జాలపై కఠిన చర్యలు

**రంగారెడ్డి** గత ప్రభుత్వ హయాంలో దొరికిందే అవకాశం అన్నట్టు ఆకాశమే హద్దుగా చోటా నాయకుల నుంచి బడా నాయకుల వరకు చెరువులు, నాలాలు ఆక్రమించి సొమ్ము చేసుకున్నారని కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని ప్రభుత్వ స్థలాలు చెరువులు కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన స్థానిక నాయకులు, ఇరిగేషన్, మున్సిపల్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి పలు చెరువులను పరిశీలించారు కామిని చెరువు రంగధాముని చెరువు కబ్జాలపై బండి రమేష్ అడిగిన ప్రశ్నలకు అధికారులు నీళ్లు నమిలారు. ఐడియల్ చెరువులో నాలా పరివాహక ప్రాంతంలో భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన సమయంలో తాము లేమంటూ తప్పించుకో చూశారు. చెరువుల కబ్జాలపై కాంగ్రెస్ ప్రభుత్వం హై లెవెల్ కమిటీని నియమించనున్నట్లు రమేష్ పేర్కొన్నారు కూకట్పల్లి చెరువుల కబ్జాలపై ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖ రాయనున్నట్లు తెలిపారు నాలాపై హై రైజ్ బిల్డింగ్స్ నిర్మాణంపై అధికారులను వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని రమేష్ సూచించారు. నాళాల కబ్జాల కారణంగా వరద పోటెత్తి బస్తీలను ముంచేత్తుతోనీదని ఆందోళన వ్యక్తం చేశారు.

# సచివాలయంలో మసీదులో ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ాఅ,ాు,ఃఅ, మైనారిటీ) మహమ్మద్ అలీ షబ్బీర్ శుక్రవారం డా. బీ.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయ ప్రాంగణం సమీపంలో ఉన్న మసీదులో ప్రార్థనలో పాల్గొన్నారు.

నమాజ్ అనంతరం మసీద్ ప్రాంగణాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీద్ కు పెద్ద ఎత్తున ముస్లీం సోదరులు వచ్చే అవకాశమున్నందన వారి సౌకర్యార్థం మసీద్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఇందు కోసం మసీద్ వెలుపల గల ఖాళీ స్థలంలో తగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా మసీదుకు గ్రిల్స్ ఫెన్సింగ్, గేట్లను, అదనంగా టాయిలెట్స్ సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో హనీ ట్రాప్

**హైదరాబాద్ :** వివాహేతర సంబంధాలు నిండు ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. గతంలో ఈ వివాదాల్లో చిక్కి మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడమో, హత్యకు గురవ్వడంతో జరగ్గా...ఇప్పుడు మగవారే బలవుతున్నారు. నెలరోజుల క్రితం యూసఫ్ గూడలో రియాల్టర్ రామన్నను హనీట్రాప్ చేసి మహిళ హత్య చేయించగా...మళ్లీ అదే తరహాలో ఉప్పల్ లో ఓ మర్డర్ చోటుచేసుకుంది. ఓ మహిళ వలకు చిక్కిన వ్యాపారి ప్రాణాలు వదులుకున్నాడు.

**కళ్లలో కారం చల్లి హత్య** హైదరాబాద్ లోని ఉప్పల్ లో దారుణ హత్య చోటుచేసుకుంది. కళ్లల్లో కారం చల్లి కత్తులతో పొడిచి పాత కార్లు కొని విక్రయించే వ్యాపారిని దారుణంగా హతమార్చారు. సికింద్రాబాద్( కు చెందిన పుస్తకాల సాయికుమార్ సెకండ్‌హ్యాండ్ కార్ల వ్యాపారం చేస్తుంటాడు. గతంలో ఆయన చిలుకానగర్ డివిజన్‌లోని ఆదర్శనగర్‌లో ఉండేవారు. అక్కడే పాత కార్లు కొని అమ్మడం చేస్తుండేవాడు. అక్కడ ఉన్నప్పుడే స్థానిక మహిళతో సాయికుమార్ కు వివాహేతర సంబంధం ఉంది. కొంతకాలం వరకు సాఫీగా సాగినా ఆ తర్వాత విబేధాలు రావడంతో ఆమె సాయికుమార్ ను దూరం పెడుతూ వచ్చింది. అయినా సాయికుమార్ ఆ మహిళను వేధించడం ఆపకపోవడంతో గొడవలు జరిగాయి. ఈ క్రమంలోనే సాయి ఆదర్శనగర్ వీడి ఉప్పల్ వచ్చి సొంతంగా వ్యాపారం చేసుకుంటున్నాడు.

**హనీట్రాప్‌తో హత్య** సాయికుమార్ ఉప్పల్ వచ్చిన ఆదర్శనగర్ కు చెందిన మహిళను వేధించడం మానుకోలేదు. ఆమె ఎంత దూరం పెడుతున్నా....పదేపదే ఫోన్లు చేసి విసిగించడంతో సాయికుమార్ అడ్డు తొలగించుకోవాలని ఆమె పథకం వేసింది. కుమార్తెతో కలిసి సాయికుమార్ కు ఫోన్ చేసి వెలుగుగుట్ట ప్రాంతానికి రప్పించింది. అప్పటికే అక్కడ మాటు వేసిన ఉన్న యువకులు సాయికుమార్ కళ్లలో కారం చల్లి కత్తులతో పొడచేశారు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్ ను స్థానికులు గమనించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ సాయికుమార్ ప్రాణాలు విడిచాడు. హత్యలో తల్లీకూతుళ్లు కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది.

**వరుస ఘటనలు** ఇటువంటి హత్య ఘటనలు ఈ మధ్యకాలంలో బాగా పెరిగిపోయాయి. ఇటీవల జూబ్లీహిల్స లో ని యూసఫ గూడలో జరిగిన హత్య కేసులోనూ తల్లీకూతుళ్లు రియాల్టర్ సింగోటం రామును హనీట్రాప్ లో దించి హత్య చేశారు. రాముతో పాతకక్షలు ఉన్న మణికంఠతో కలిసి పథకం ప్రకారం తల్లీకూతుళ్లు హతమార్చారు. లౌక్యంగా ఫోన్ లో మాట్లాడి నమ్మించి నిర్మానుష్య ప్రదేశాలకు రప్పించి మహిళల హత్యలకు పాల్పడుతుండటం కలకలం రేపుతోంది. ఈ రెండు ఘటనల్లోనూ తల్లీ కుమార్తెలిద్దరూ పాల్గొనడం విశేషం. హైదరాబాద్ నగరంలో వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మాయలేడిల వలలో పడొద్దని సూచిస్తున్నారు. ఎవరైనా కిలేడీలు బెదిరింపులకు పాల్పడుతుంటే స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఇలాంటి ఘటనలతో సంబంధం ఉన్న పాత కేసులపై నిఘా ఉంచాలని పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారు. మాయమాటలు చెప్పి ముగ్గులోకి దించే మహిళలతో జాగ్రత్తగా ఉండాలని..అనుమానస్పదంగా ఉంటే ఏకాంత ప్రదేశాలకు వెళ్లొద్దని సూచిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం వెతుకుతున్నారు. మహిళలతో పాటు హత్యలో పాల్గొన్న మరో ఇద్దరి జాడ కోసం ఆరా తీస్తున్నారు.

# ప్రభుత్వంతో ఉద్యోగ చర్చలు విఫలం

**విజయవాడ :** బకాయిలు తీర్చాలంటూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో మంత్రుల బృందం చేపట్టిన చర్చలు మరోసారి విఫలమయ్యాయి. గతంలో సీఎం జగన్ ఇచ్చిన హామీలు సహా ఇంతకు ముందు ఆందోళన సమయంలో మంత్రుల కమిటీ ఇచ్చిన హామీలపై శుక్రవారం ఉద్యోగ సంఘాలతో చర్చించింది. వీటిపై లిఖిత పూర్వక హామీకి ఉద్యోగ సంఘాలు పట్టుబట్టాయి. అలాగే మధ్యంతర భృతిపై కూడా ఎటూ తేల్చకపోవడంపై ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో గతంలో ఇచ్చిన హామీలపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన ఉద్ధృతం చేశారు. సీపీఎస్ రద్దు సహా బకాయిలు చెల్లింపు, కొత్త పీఆర్సీ, ఐఆర్(ప్రకటన తదితర డిమాండ్లు నెరవేర్చాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతోంది. అందులో భాగంగానే విడదల వారీగా నిరసనలు చేపట్టిన ఉద్యోగ సంఘాలు.. ప్రభుత్వం స్పందించకుంటే మరోసారి ఛలో విజయవాడకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ నెల 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి తీరుతామని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల ముందు ఉద్యోగులతో ఇబ్బందులు తప్పవని ప్రభుత్వం గ్రహించింది. అందుకే ఉద్యోగ సంఘాలను చర్చలకు అహ్వానించింది. సచివాలయంలో మంత్రుల కమిటీ ఉద్యోగులతో జరిపిన చర్చలు కొలిక్కి రాలేదు. ముఖ్యంగా ఐఆర్ ప్రకటనపై ఉద్యోగులు పట్టుబట్టగా... ప్రభుత్వం మరోసారి దాటవేత ధోరణి అవలంభించడంపై ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. మంత్రులు బొత్స( సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డితో పాటు సీనియర్ అధికారులు చర్చలో పాల్గొన్నారు. అటు ఉద్యోగ సంఘాల నుంచి బండి శ్రీనివాసరావు. బొప్పరాజు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, వెంకట్రామిరెడ్డి సహా పలువురు ఉద్యోగ సంఘం నేతలు చర్చలో పాల్గొన్నారు.

**చర్చలు విఫలం** ముఖ్యంగా పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలపైనే ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ చర్చలు మరోసారి విఫలమయ్యాయి. ఎన్నికలు సమయం దగ్గరపడుతుండంతో మధ్యంతర భృతి ప్రకటించాలని ఉద్యోగులు పట్టుబట్టగా...ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాలేదని ఉద్యోగం సంఘం నేత బొప్పరాజు వెంకటేశ్వర్లు మండిపడ్డారు, కొత్త పీఆర్సీ కొలువుదీరడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉండటంతో అప్పటిలోగా ఐఆర్ ప్రకటించి ఉద్యోగులకు సర్దుబాటు చేయాలని ఉద్యోగులు కోరారు. గతంలో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఉద్యోగుల ఉద్యమంతో.. పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు, డీఏలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. వాటిని అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో మరోసారి ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. ఎన్నికల ముందు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే..ఈనెల 27న చలో విజయవాడ నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. దీంతో మరోసారి ఉద్యోగ సంఘ నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. ఈ చర్చలు సైతం కొలిక్కి రాకపోవడంతో ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

# ఏపీ, టెట్ పరీక్షల రీషెడ్యూల్‌పై విచారణ

**విజయవాడ :** ఏపీలో టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య సరైన సమయం ఉండాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. షెడ్యూల్ మార్చాలని దాఖలైన పిటిషన్ పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తుది విచారణను ఈ నెల 28కి హైకోర్టు వాయిదా వేసింది. రెండు పరీక్షల మధ్య నిర్ణీత సమయం ఉండాలని డిమాండ్ చేస్తూ కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్‌ను రద్దు చేసి కొత్త షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ లో కోరారు. అయితే, దీనిపై బుధవారమే వాదనలు పూర్తి అయ్యాయి. తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వు చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షలకు కనీసం నెల రోజుల వ్యవధి ఇవ్వడం సముచితమని హైకోర్టు ఇటీవల ప్రాథమికంగా అభిప్రాయపడింది. షెడ్యూల్‌లో మార్పులు చేసే ఆలోచన ఏమైనా ఉందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. సర్కారు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో తగిన ఉత్తర్వులు జారీ చేస్తామంటూ విచారణను వాయిదా వేసుకుంటూ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పిటిషన్ పై విచారణ చేసిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# కుమారధార తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

### - భద్రతా ఏర్పాట్లపై టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారుల సమీక్ష



**తిరుమల** తిరుమలలో ఫిబ్రవరి 24న శనివారం జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటికి టీటీడీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై టీటీడీ నిఘా మరియు భద్రతా విభాగం, పోలీసు అధికారులు శుక్రవారం తిరుమలలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం 5.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థానికి భక్తులను అనుమతిస్తారు. అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తులను అనుమతిస్తారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రయివేటు వాహనాలను అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరడమైనది. పాపవినాశనం నుండి కుమారధార తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.మార్గమధ్యంలో తాగునీటిని అందుబాటులో ఉంచారు. అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో పాపవినాశనం డ్యామ్ వద్ద ఉదయం 6 గంటల నుండి భక్తులకు పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం, పాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రయివేటు సంస్థలు, వ్యక్తులు అన్నదానం చేసేందుకు అనుమతి లేదు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన షెడ్లు, మార్గమధ్యలో నిచ్చెనలు, తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అంబులెన్స్‌లు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితోపాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచారు.

## కథ,కథనంలో బలం లేని
# సుందరం మాస్టారు చిత్రం




ఏ సినిమా కయినా కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. అప్పుడు చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రముఖ నటుడు రవితేజ నిర్మాణ సంస్థను ప్రారంభించి కొత్తవాళ్ళకి ప్రోత్సాహం ఇస్తూ, చిన్న సినిమాలను తీస్తున్నారు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' అనే సినిమాతో కళ్యాణ్ సంతోష్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేశారు. హాస్య నటుడిగా పలు చిత్రాలలో నటించిన హర్ష చెముడు ఈ సినిమాతో కథానాయకుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు, దివ్య శ్రీపాద కథానాయకురాలు. సుందరం (హర్షవర్ధన్) ఒక ప్రభుత్వ కళాశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతనికి కట్నం మీద ఆశ ఎక్కువ, అందుకని ఎవరు ఎక్కువ కట్నం ఇస్తారా అని పెళ్లి ప్రయత్నాల్లో ఉంటాడు. ఆ ప్రాంత ఎమ్మెల్యే (హర్షవర్ధన్)కి మిరియాలమెట్ట గ్రామం నుండి తమ వూరికి ఒక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని పంపించమని లేఖ వస్తుంది. మిరియాల మెట్ట అనే గ్రామ ప్రజలు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటారు, ఆ గ్రామంలోకి బయట వాళ్ళకి కూడా ప్రవేశం లేదు. కానీ ఆ గ్రామంలో ఒక విలువైన వస్తువు ఎదో ఉందని, ఆ వస్తువుని కనిపెట్టి ఆ గ్రామాన్ని తన నియోజకవర్గంలో కలిపేయాలని ఎమ్మెల్యే సుందరాన్ని కోరతాడు. దానితో తనకి పేరొస్తుందని, సుందరాన్ని డిఈఓ గా ప్రమోషన్ కూడా ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇస్తాడు. ప్రొమోషన్ వస్తే కట్నంగా ఇంకా ఎక్కువ డబ్బు రాబట్టవచ్చు అని సుందరం కూడా ఆ గ్రామానికి వెళ్ళడానికి ఒప్పుకుంటాడు. సుందరం ఇంగ్లీష్ టీచర్ గా మిరియాల మెట్ట గ్రామంలో అడుగుపెడతాడు. కానీ అతనికి ఆశ్చర్యంగొలిపే విషయం ఏంటంటే, అక్కడ ఆ గ్రామస్థులు అందరూ సుందరం మాస్టర్ కన్నా చక్కగా ఇంగ్లీష్ మాట్లాడుతూ వుంటారు. సుందరంకి ఇంగ్లీష్ సరిగ్గా రాదనీ అతనికే ఒక పరీక్ష పెడతారు. ఆ పరీక్షలో ఫెయిలైతే ఉరితీత అని చెప్తారు. మరి ఆ పరీక్షలో సుందరం సఫలం అయ్యాడా, విఫలం అయ్యాడా, ఇంతకీ ఆ వూర్లో వున్నా విలువైన వస్తువు ఏంటి? అది సుందరం కనిపెట్టాడా? అతనికి ప్రమోషన్ వచ్చిందా? ఇంతకీ అతని పెళ్లి సంగతి ఏమైంది? ఇవన్నీ తెలియాలంటే 'సుందరం మాస్టర్' సినిమా చూడాల్సిందే. హర్ష చెముడు కథానాయకుడిగా సినిమా అనగానే వినోదాత్మకంగా ఉంటుందని అనుకొనన్న వారికి తీవ్ర నిరాశ తప్పదు. వినోదాత్మకంగా కానీ, ఇటు ఏదైనా కథాబలం వున్న సినిమాగా కానీ తెరకెక్కించలేదు. అసలు ఈ సినిమా ద్వారా దర్శకుడు ఏమి చెప్పాలనుకున్నాడో కూడా అది చెప్పలేకపోయాడు. కథ సరిగా లేకుండా కేవలం రెండు గంటలకి పైగా ఎదో అక్కడక్కడా కొన్ని హాస్య సన్నివేశాలు పెట్టి సినిమా నడిపిద్దాం అన్న రీతిలో సినిమా సాగింది. నటీనటుల విషయానికి వస్తే హర్ష చెముడు తన పాత్రకి తగిన న్యాయం చేసాడు. అక్కడక్కడా హాస్యం పండించాడు. దివ్య శ్రీపాద కథానాయకురాలిగా బాగుంది, కానీ ఆమెకి పెద్దగా ప్రాధాన్యం లేని పాత్ర ఇచ్చారు. హర్షవర్ధన్ ఎమ్మెల్యేగా, అతని పీఏ గా భద్రం పరవాలేదనిపించారు.

ఇక మిగతా నటీనటులం దరూ తమ పాత్రల పరిధి మేరకు చేశారు. ఛా యాగ్రహణం పరవాలేదు, సంగీతం బా గుంది. మాటలు ఆలోచనాపరంగా వున్నాయి, కొంచెం వేదాంత ధోరణిలో కూడా వున్నాయి. రవితేజ లాంటి సీనియర్ నటుడు ఈ సినిమా ఎలా న మ్మినిర్మాతగాఒప్పుకున్నారోఆయనకే తెలియాలి.

## తెలుగులో పట్టుకోసం
# జాన్వీ యత్నం



గత కొన్నేళ్లలో టాలీవుడ్ మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. దీంతో బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లు మాత్రమే కాదు.. యంగ్ హీరోయిన్లు సైతం తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏదైనా ఆఫర్ వస్తే కాదనుకుండా ఓకే చెప్పేస్తున్నారు. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎన్‌టీఆర్ సరసన నటించనున్న 'దేవర'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఈ మూవీ నుండి తన ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. 'దేవర'లో తను హీరోయిన్‌గా నటిస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి ప్రతీ ఇంటర్వ్యూలో తనకు ఈ సినిమాకు సంబంధించిన ప్రశ్నలే ఎదురవుతున్నాయి. ఇక తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలుగు నేర్చుకోవడంపై జాన్వీ స్పందించింది. దేవర' చిత్రంలో జాన్వీ కపూర్.. తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. పల్లెటూరి పిల్లగా, అచ్చమైన తెలుగమ్మాయిగా జాన్వీ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని విశేషాలను పంచుకుంది ఈ భామ. 'నేనెప్పుడూ తెలుగు నేర్చుకోలేదు. ఆ విషయంలో ఇప్పటికీ సిగ్గుపడుతున్నాను. మామూలుగా వింటుంటే అర్థం చేసుకోగలను. కానీ మాట్లాడలేను. నేను బాధపడే విషయాల్లో అది కూడా ఒకటి. ఇలా నేర్చుకోవాలి అనే ఆలోచన నాలో చాలాకాలంగా లేదు. కానీ దేవర టీమ్ మాత్రం చాలా ఓపికగా నాకు సహాయపడుతున్నారు. వారంతా పెద్ద స్టార్స్‌తో పనిచేస్తున్నా కూడా నా డైలాగుల విషయంలో నాకు సాయం చేయడం కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని 'దేవర' టీమ్ చేస్తున్న సాయం గురించి చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అవ్వకముందే సూర్య, రామ్ చరణ్ లాంటి స్టార్లతో కూడా జాన్వీ నటించనుందని తన తండ్రి బోనీ కపూర్.. ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూడా జాన్వీ స్పందించింది. 'మా నాన్న వెళ్లి ఏదో అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. ఆయన ఏం చెప్పారో కూడా నాకు సరిగ్గా తెలియదు. నాన్న నాతో గానీ, నిర్మాతలతో గానీ ఏమీ మాట్లాడలేదని నేను కచ్చితంగా చెప్పగలను. అప్పుడప్పుడు కేవలం షూటింగ్స్ మాత్రమే చేసుకుంటూ ఏ అనౌన్స్‌మెంట్, క్లారిటీ లాంటివి లేని ప్రపంచంలోకి వెళ్లిపోతే బాగుంటుంది అనిపిస్తుంది' అని బోనీ కపూర్ ఇచ్చిన ప్రకటన గురించి వ్యాఖ్యలు చేసింది. హిందీలో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో దూసుకుపోతున్న సమయంలోనే జాన్వీ కపూర్‌కు టాలీవుడ్ నుండి పిలుపు వచ్చింది. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అయితే తనకు టాలీవుడ్‌లో కూడా గుర్తింపు వస్తుందని ఎదురుచూస్తున్న జాన్వీకి ప్రతీసారి నిరాశే ఎదురవుతోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు ఏకంగా ఈ మూవీ రిలీజ్ ఆరు నెలలు పోస్ట్‌పోన్ అయ్యింది. దీంతో ఎన్‌టీఆర్ ఫ్యాన్స్‌తో పాటు జాన్వీ ఫ్యాన్స్ కూడా ఫీల్ అవుతున్నారు. ప్రస్తుతం జాన్వీ చేతిలో మూడు హిందీ చిత్రాలు ఉండగా.. అవన్నీ ఈ ఏడాదిలో విడుదలకు సిద్ధమవుతున్నాయి.

## మా సినిమాకు
# పిల్లా బచ్చాలు రావద్దు

**ఎ సర్టిఫికెట్‌ను ప్రమోట్ చేస్తున్న తంత్ర**




ఏ దర్శకనిర్మాత అయినా.. తమ సినిమా అందరూ చూడాలని కోరుకుంటారు. కానీ.. ఈ దర్శకనిర్మాతలు ముందే వార్నింగ్ ఇస్తున్నారు. కారణం.. ఈ సినిమాకు వచ్చిన సెన్సార్ సర్టిఫికేట్ అలాంటిది మరి. తమ సినిమాకి ఎ సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ వెరైటీగా రియాక్ట్ అయ్యింది. మా సినిమాకి పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'ఎ ని పెద్దగా హైలైట్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది. నిజానికి ఇదొక సరికొత్త క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ అని చెప్పుకోవాలి. అలానే తమ సినిమా మంచి హర్రర్ ఎలిమెంట్స్‌తో థ్రిల్ చేస్తుందని కాన్ఫిడెంట్‌గా ఉన్న మేకర్స్.. చిన్నపిల్లలు రావద్దని వారిస్తూ.. వార్నింగ్ ఇస్తున్నారు. ఈ ప్రమోషనల్ స్ట్రాటజీ నిజంగానే మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఈ వార్నింగ్.. అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తుంది. ఇప్పటికే రిలీజైన చిత్ర టీజర్, సాంగ్స్ మంచి స్పందన రాబట్టుకోగా.. తాజాగా మేకర్స్ వదిలిన వార్నింగ్ పోస్టర్ మరింతగా.. ఈ సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ అనన్య నాగళ్ల పల్లెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలకి గురైన బాధితురాలిగా టీజర్‌లో కనపడితే.. 'ధీరే ధీరే' సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుల్ని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకి జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణకానున్నాడు. వీరే కాకుండా 'మర్యాదరామన్న' ఫేం సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ఈ హార్డ్‌హిట్టింగ్ హర్రర్ డ్రామాకి తమదైన గాఢతని తీసుకొచ్చారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలుపుతున్నారు. మారుమూల శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్‌డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని 'తంత్ర'తో సాధించారు. ఫస్ట్ కాపీ మూవీస్, బి ద వే ఫిల్మ్స్ బ్యానర్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా ట్రైలర్‌ని త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవి చైతన్య తెలిపారు.

## మంచి పాత్రలు వస్తే
# మళ్లీ నటిస్తా

**- మన్మధుడు హీరోయిన్ అన్ను**



తాగితే కదా నచ్చుతుందో లేదో తెలిసేది'... ఈ డైలాగ్ వినగానే 'మన్మథుడు' చిత్రం ఎలాగైతే గుర్తొస్తుందో అమాయకంగా ఆ డైలాగ్ చెప్పిన అన్షు కూడా అంతే గుర్తొస్తుంది. మన్మథుడు చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన ఈ బ్యూటీ ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' చిత్రంలో నటించింది. తమిళంలో రెండు చిత్రాల్లో గెస్ట్ అపీయరెన్స్ లో కనిపించి మెప్పించింది. హీరోయిన్ గా నటించించి రెండు చిత్రాల్లోనే అయినా యువత మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. సచిన్ సగ్గర్ ను పెళ్లి చేసుకుని స్థిరపడింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. తాజాగా ఓ తెలుగు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సడెన్ గా సినిమాలు ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో కారణాలను చెప్పింది. 'ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. మా పూర్వీకులు భారతీయులే. 16 ఏళ్ల వయసులో ఇండియా వచ్చాను. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చింది, దీంతో నా కల నిజమైనట్టు అనిపించింది. అయితే సినిమాల్లో యాక్టివ్ కావాలనుకున్నా. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలనుకున్నా. కానీ మంచి అవకాశాలు రావడంతో సినిమాల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు వున్నాయి. కానీ అప్పుడు నాన్నే నా వెంట ఉండేవారు. ఎక్కడికి వెళ్లాలన్నా నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేది. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లోనూ సెకెండ్ హీరోయిన్ గానే చేశా. రెంటింటిలోనూ నా పాత్ర చనిపోతుంది.

ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో అలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ఆ తరహా పాత్రలు చేయడం కన్నా ఖాళీగా ఉంటే బెటర్ అనిపించి సినిమాల్ని వదిలేశా' అని అన్నారు. ప్రస్తుతం తనకు నచ్చే క్యారెక్టర్ ఆఫర్ చేస్తే మళ్లీ సినిమాల్లో నటిస్తా అని ఆమె తెలిపారు.

## మళ్లీ వేగం పుంజుకున్న
# గేమ్ ఛేంజర్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. 'ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తునట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగనుంది.ఓ సాధారణ యువకుడు అసాధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతున్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కైరా అద్వానీ కథానాయికగా నటిస్తోంది. అరవింద్ స్వామి, ఎస్‌జే సూర్య, సురేష్ గోపి, ఈషా గుప్తా, అంజలి, శ్రీకాంత్, జయరామ్, సునీల్, హ్యారీ జోష్ మరియు నవీన్ చంద్ర ఈ సినిమాలో కీలక పాత్రలలో కనిపించనున్నారు.



# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.?

- నోటీసులు కూడా ఇవ్వలేని టౌన్ ప్లానింగ్ అధికారులు
- టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది డ్యూటీ చేయడం మర్చిపోయారా.?
- ప్రజా ప్రతినిధుల కనుసైగల్లోనే అవినీతి అక్రమాల నిర్మాణాలు







**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. అధికారులు ఏసీ గదికె పరిమితం కావడంతో కిందిస్థాయి సిబ్బందికి అనధికారికంగా బాధ్యతలు అప్పగించరని దొరికిందే చాన్స్ అంటూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు.

ఎవరైనా ప్రశ్నిస్తే స్థానిక కార్పొరేటర్ల పేరు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది నిబంధనలకు పూర్తి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఉన్నత అధికారులు సైతం అక్రమ నిర్మాణాలను అరికట్టడంతో పూర్తిగా విఫలం చెందుతున్నారు దానితో జిహెచ్ఎంసి కి రావాల్సిన ఆదాయం భారీగా తగ్గిపోయి అధికారుల సిబ్బంది ఆదాయం బాగా పెరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ కావడం విడ్డూరం.

### నోటీసులు కూడా ఇవ్వలేని నిర్లక్ష్యం..

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ లో శ్రీనివాస హోటల్ పైన అక్రమంగా రెండు అంతస్తుల నిర్మాణం అదేవిధంగా పెట్రోల్ బంక్ పక్కన పక్కింటి నెంబర్ 6-37/2, లో అక్రమ అంతస్తులు, పక్కింటి నెంబర్ సి-3-6-37/ఎ లో ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా అక్రమ అంతస్తులు స్టిల్ట్ లో నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం నోటీసులు జారీ చేసి అధికారులు సిబ్బంది సెటిల్మెంట్ చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదు అంటే అధికారుల సిబ్బంది నిర్లక్ష్యం ఎంత తీవ్ర స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి అక్రమ నిర్మాణం వెనుక స్థానిక కార్పొరేటర్ల పేరు చెప్పి అధికారులు తప్పించుకోవడం జరుగుతుందని కార్పొరేటర్లు అభివృద్ధి చేయడానికి అక్రమ నిర్మాణాలను చేయించడానికి అన్న సందేహం కలుగుతుందని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ స్పందించి అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# లాస్యనందిత మృతిపై విచారణ జరపాలి: బండి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు.

యువ మహిళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు. ఎమ్మెల్యే లాస్య మరణం రోడ్డు ప్రమాదం వల్లనే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని వెల్లడించారు.




# మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ విభాగంలో కుమ్ములాట

- డీసీపీ సెక్షన్ ఆఫీసర్ మధ్య పెరుగుతున్న వైరం.?
- ఒకరిపై ఒకరు కక్ష సాధింపు దిశగా అడుగులు
- లంచాలే పరమావధిగా విధుల నిర్వహణ
- తిమింగలాలుగా మారిన మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ అవినీతికి జంకుతున్న ఉన్నత అధికారులు
- జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి అధికారుల జేబులకు డబ్బులే డబ్బులు
- అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తున్న డిప్యూటీ కమిషనర్ రాజు




ప్రజాప్రశ్న

అనుమతుల జారీలో పూర్తిగా గోల్ మాల్





మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మధ్య సైలెంట్ వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఒకరిపై మరొకరు కక్ష సాధింపు చర్యలు వరకు దిగజారారని సర్కిల్ కార్యాలయంలోని కొందరు అధికారులు గుసగుసలాడుకుంటున్నారు. డీసీపీ శ్రీనివాస్ యాదవ్, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ మధ్య వైరం పెరిగిందని , అధికారుల మధ్య వైరం డిప్యూటీ కమిషనర్ కు తలనొప్పిగా మారడమే కాకుండా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కింద స్థాయి సిబ్బందిపై కూడా దీని ప్రభావం పడుతోంది. టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఈ అధికారులు ఒకరిపై మరొకరు బహిరంగంగానే విమర్శించుకోవడం సర్వసాధారణంగా మారిపోయి. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పరుచుకున్నట్లు అధికారుల మధ్య వైరం వచ్చింది డబ్బులు సర్దుబాటులోనే అనే విషయం ప్రజలకు ఇట్టే అర్థమవుతోంది. నిజానికి సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న తుల్జా సింగ్ పై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈయన అవినీతిని చూసి కార్పొరేటర్లు సైతం జంకుతున్నారు. పేరుకు సెక్షన్ ఆఫీసర్ అయిన అవినీతిలో జిహెచ్ఎంసిలకే టాపర్గా నిలిచారని జిహెచ్ఎంసి సిబ్బంది చర్చించుకోవడం విడ్డూరంగా మారింది. ఈ మచ్చ అటు డిసిపి శ్రీనివాస్ యాదవ్ ఇటు డిప్యూటీ కమిషనర్ రాజు పై కూడా పడటం కారణంగా వీరి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయని సర్కిల్ సిబ్బందిలో చర్చ నడుస్తోంది. నిజానికి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అనేక అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి దీనికి అధికారుల లంచగొండితనమే కారణమని అందరూ వాపోతున్నారు. కట్టిన ఇళ్లకు అనుమతులు ఇవ్వడం, రోడ్లు విస్తరణ లేని చోట కూడా లంచాలు తీసుకుంటూ ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం మల్కాజ్గిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సర్వసాధారణంగా మారిపోయింది. వీళ్లకు లంచాలు ఇస్తే చాలు ఎలాంటి దానకైనా అనుమతులు ఇచ్చేస్తారు చివరికి రిజెక్ట్ చేసిన ఫైల్ కు సైతం అనుమతులు ఇచ్చేంత అవినీతికి తెగపడ్డారు ఈ అధికారులు. జిహెచ్ఎంసి నియమ నిబంధనలు వీళ్లకు వర్తించవు డబ్బులు కనిపిస్తే చాలు పూర్తిగా దిగజారిపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకపక్క రోడ్డు విస్తీర్ణం లేదు అని చెబుతూ అనుమతులు తిరస్కరించిన అధికారులు మరోవైపు కొద్ది రోజులలోనే తిరిగి అనుమతులు ఇవ్వడం వీరి లంచగొండితనానికి ఇదే సాక్ష్యం అని చెప్పుకోవచ్చు. ఇంత అవినీతి జరుగుతున్న జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం పూర్తిగా నిద్రపోతుంది వాళ్లకు జీతాలు దండగన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే ఆధారాలతో సహా అనేక కథనాలు ప్రచురించిన పై స్థాయి అధికారులు కూడా వీటిపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవడంలో గల కారణాలు ఏంటో అర్థం అవడం లేదు. ఒకవైపు విజిలెన్స్ అధికారులు మరోవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ గా మారిన మల్కాజిగిరి సర్కిల్ అధికారులపై దృష్టి సాధించలేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. ఇప్పటికైనా జోనల్ కమిషనర్, జోనల్ స్థాయి అధికారులు స్పందించి సంబంధిత అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రజాప్రశ్న

మీ అవినీతికి దండం నిర్మాణంలో ఉన్న భవనానికి అనుమతులు

### జిహెచ్ఎంసి ఆదాయానికే గండి..

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో సెక్షన్ ఆఫీసర్, ఏసీపి అవినీతి అంతా ఇంత కాదు ఇటీవల అవినీతిపై కౌన్సిల్ మీటింగ్లో సైతం చర్చ జరిగిందంటే సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ అవినీతి ఎంత తీవ్ర స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నత అధికారులు సైతం సెక్షన్ ఆఫీసర్ అవినీతిపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయకుండా మౌనంగా ఉన్నారంటే వాళ్లకు సైతం ఎంత స్థాయిలో వాటాలు అందాయో అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588